


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 4TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 129 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 4 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 129 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సీఎం రేవంత్ ని కలిసిన చిరు.. కారణం ఏంటి?



# అవయవ దానంలో తెలంగాణ టాప్

### గత ఏడాది 188 మంది నుంచి అవయవాల సేకరణ

### జీవన్‌దాన్‌కు అవార్డు అందజేసిన కేంద్ర మంత్రి నడ్డా

**హైదరాబాద్, ఆగస్టు 3**

: అవయవ దానంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. 2024లో ప్రతి పది లక్షల జనాభాకు దేశంలో సగటున 0.8 అవయవ దానాలు జరిగితే, రాష్ట్రంలో 4.88 జరిగాయని కేంద్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది. అవయవ దానంలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు గానూ తెలంగాణకు నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యు ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ (నోట్టో) అవార్డు ప్రకటించింది. జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా తెలంగాణ జీవన్‌దాన్ ప్రతినిధులకు ఈ అవార్డును అందజేశారు.అవయవ దానంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవడం పట్ల రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు. బ్రెయిన్ డెత్ కేసుల్లో అవయవాలు వృథా పోకుండా, దానం చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ కింద అవయవ మార్పిడి చికిత్సను ఉచితంగా అందిస్తున్నామన్నారు. 2024లో 188 మంది బ్రెయిన్ డెత్ డోనర్ల నుంచి 725 అవయవాలను సేకరించామని, వాటిని అవసరమైన వారికి అమర్చి వారి ప్రాణాలు కాపాడగలిగామని మంత్రి వెల్లడించారు.



## తల్లీ, కుమార్తెల దారుణ హత్య

**భర్త ఇంట్లో లేని సమయంలో ఘటన**

**కాకినాడ జిల్లా సామర్లకోటలో దారుణం**

**రంగంలోకి క్లూస్‌టీం.. పోలీసు దర్యాప్తు ముమ్మరం**



సామర్లకోట, ఆగస్టు 3 : కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణ శివారులోని సీతారామ కాలనీలో దారుణం జరిగింది. భర్త ఇంట్లో లేని సమయంలో భార్యను, ఇద్దరు కుమార్తెలను ఆగంతకులు కిరాతకంగా హత్య చేశారు. హత్యకు గురైన చిన్నారుల్లో ఒకరికి ఎనిమిది ఏళ్లు, మరొకరికి నాలుగేళ్లు. లారీ డ్రైవర్‌గా పని చేస్తున్న ములపర్తి ప్రసాద్ శనివారం రాత్రి డ్యూటీకి వెళ్లి ఆదివారం ఉదయం ఇంటికి వచ్చాడు. ఎంతసేపు కొట్టినా తలుపులు తీయకపోవడంతో వెనుక వైపు తలుపులు తొలగించి లోనికి వెళ్లాడు. గది మధ్యలో భార్య మాధురి (26), కుమార్తెలు పుష్పకుమారి(8), జెస్సీ లోవ (6) రక్తపు మడుగులో పడి ఉండడాన్ని చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. వెంటనే సామర్లకోట పోలీసులకు సమాచారం అందించాడు. సామర్లకోట సీఐ కృష్ణభగవాన్, సిబ్బందితో సంఘటనా స్థలిని పరిశీలించారు. హతుల ఒంటిపై గాయాలను బట్టి మాధురిని ఇనుపరాడ్డుతోను, పిల్లలను రాళ్లతోనూ కొట్టి చంపినట్లు భావిస్తున్నారు. క్లూస్ టీం, పోలీసు జాగిలాలతో క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఘటనపై ఆరా తీశారు. హంతకుల కోసం పోలీసు బృందాలు ముమ్మరంగా గాలింపు ప్రారంభించాయని సీఐ వెల్లడించారు. హత్యకు గల కారణాలు తెలియరాలేదని, దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌తో సత్తా చాటిన భారత్

**దేశీయంగానే డ్రోన్లు, క్షిపణుల అభివృద్ధి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు**

**ఆపరేషన్ సిందూర్‌లో భాగస్వామ్యమైన రక్షణ రంగ శాస్త్రవేత్తలకు సత్కారం**




**హైదరాబాద్, ఆగస్టు 3 :**

ఆపరేషన్ సిందూర్‌తో భారతదేశ శక్తి, సామర్థ్యాలు ప్రపంచానికి మరోమారు తెలిశాయని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు అన్నారు. స్వదేశీ క్షిపణులు, డ్రోన్లు, శక్తిమంతమైన ఎలక్ట్రానిక్ వార్ఫేర్, శత్రుదుర్భేద్యమైన రక్షణ వ్యవస్థ వినియోగంతో భారత్ తన శక్తి, స్థాయిని చాటిందన్నారు. భారత్ ఆర్థికంగా కుదేలైన దేశమని ప్రచారం చేస్తున్న వారికీ భారత్ సత్తా అతి త్వరలోనే

## యూపీలో కాలువలోకి కారు.. 11 మంది మృతి



గోండా, ఆగస్టు 3:

ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. పృథ్వీనాథ్ ఆలయ దర్శనం కోసం భక్తులతో బయలుదేరిన ఓ బొలేరో వాహనం అదుపుతప్పి కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మందితో సహా పదకొండు మంది మృతి చెందారు. మరో నలుగురు గాయపడ్డారు. పృథ్వీనాథ్ ఆలయానికి 15 మంది బొలేరో వాహనంలో బయలుదేరారు. మార్గం మధ్యలో కారు అదుపుతప్పి సరయు కాలువలో పడిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులు, రెస్క్యూ బృందాలతో

## హెచ్‌ఐసీసీలో సీఎం రేవంత్ కీలక ప్రకటన !

**హైదరాబాద్, ఆగస్టు 3 :**

హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా జరిగిన "తెలంగాణ క్రీడా సదస్సు"లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమైన ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ %–% 2025'ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ యువత ప్రపంచ స్థాయిలో పోటీ పడాల్సిన అవసరం ఉంది. సరైన స్పోర్ట్స్ పాలసీ లేకపోవడం వల్లే యువత మాదకద్రవ్యాల వంటి వ్యసనాల్లో చిక్కుకుంటోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

పభుత్వం విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుందని సీఎం స్పష్టం చేశారు.

స్పోర్ట్స్ పాలసీలో కీలక అంశాలు..

ఈ స్పోర్ట్స్ పాలసీ పీపీపీ (పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌లో రూపుదిద్దుకుందన్నారు. దేశ, రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు, స్పోర్ట్స్ యూనివర్సిటీలు నడిపిన



# ఆపరేషన్ సిందూర్‌తో సత్తా చాటిన భారత్

అర్థమవుతుందని అమెరికా అధ్యక్షుడిపై ధ్వజమెత్తారు. హైదరా బాద్‌లో ఆదివారం జరిగిన 'ఆపరేషన్ సిందూర్‌లో భాగస్వామ్యం వహించిన సైనికులకు, శాస్త్రవేత్తలకు వందనం' అనే కార్యక్రమంలో వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అఖిల భారత శైక్షిక్ మహాసంఘ(ఏబీఆర్ఎసఎమ్), వాయిస్ ఆఫ్ హైదరాబాదీ అకడమిషియన్స్ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆపరేషన్ సిందూర్‌లో ప్రత్యక్ష, పరోక్ష పాత్ర పోషించిన రక్షణశాస్త్రవేత్తలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యుద్ధక్షేత్రంలో హీరోలు సైనికులైతే, శక్తిమంతమైన యుద్ధ వ్యవస్థలను అభివృద్ధి చేసి సైనికులకందించిన శాస్త్రవేత్తల పాత్ర కీలకమని ప్రశంసించారు. స్వాతంత్ర్య భారత్.. దేశ ప్రయోజనాలకు అనుగుణంగా వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని, ఈ విషయంలో ఇతరుల జోక్యానికి చోటు లేదన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇతివృత్తంగా మల్లేపల్లి మోహన్ స్వరపరిచిన శౌర్యగీతాన్ని ఆవిష్కరించిన వెంకయ్య.. గీత రచయిత అగరం వసంత్, ఆంగ్ల అనువాదకుడు వంగీపురం శ్రీనివాసాచార్యను అభినందించారు.

శాస్త్రవేత్తలకు సన్మానం

డీఆర్‌డీవో మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ ఉమ్మాలనేని రాజాబాబు, నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజరీ బోర్డు సభ్యుడు డాక్టర్ జి. సతీషరెడ్డి, తెలంగాణ, ఏపీ సబ్‌ఏరియా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, సెంటర్ ఫర్ హైఎనర్జీ సిస్టమ్స్ డైరెక్టర్ జగన్నాథ నాయక్, ఆకాశ్ మిస్సైల్ ప్రోగ్రాం మాజీ ప్రాజెక్టు డైరెక్టర్ చంద్రమౌళి, ఆకాశ్ ప్రాజెక్టు డైరెక్టర్ అజిత్ బి చౌదరి, అస్త్ర మిస్సైల్ సిస్టమ్ మాజీ ప్రాజెక్టు డైరెక్టర్ పాట్రిక్ డిసిల్వా, అస్త్ర ప్రైమ్ ప్రాజెక్టు డైరెక్టర్ నరేంద్ర కాలె, అనంత్ టెక్నాలజీస్ సీఎండీ పావులూరి సుబ్బారావును సన్మానించారు. కాగా, స్వదేశీ ఆయుధాలను విస్తృతంగా వాడిన తొలి యుద్ధంగా ఆపరేషన్ సిందూర్ నిలుస్తుందని డీఆర్‌డీవో మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ ఉమ్మాలనేని రాజాబాబు అన్నారు. సతీష్ రెడ్డి మార్గదర్శకత్వంలో యాంటీ డ్రోన్ టెక్నాలజీని అభివృద్ధి చేశామని సెంటర్ ఫర్ హైఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ డైరెక్టర్ జగన్నాథ నాయక్ తెలిపారు. ఇక, ఎంతోమంది సమ్మిళిత కృషితో అభివృద్ధి చేసిన ఆకాశ్ క్షిపణిలో మొదటి స్వదేశీ సెన్సార్‌ను జగన్నాథ్ నాయక్ అమర్చారని, ఆ సెన్సార్ వల్లే నేడు ఆకాశ్ శక్తిమంతంగా పని చేస్తోందని ఆకాశ్ ప్రాజెక్టు డైరెక్టర్ అజిత్ బి చౌదరి పేర్కొన్నారు.

# 37 ఔషధాల ధరల తగ్గింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 3: పలు వ్యాధులతో బాధపడుతున్న వారికి కేంద్రం ఊరట కల్పించింది. 37 నిత్యావసర ఔషధాల ధరలను తగ్గించింది. ఈ మేరకు జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) సీలింగ్ ధరలను జారీ చేసింది. వీటిలో ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు, వాపుల నుంచి మధుమేహం, విటమిన్ లోపాల వరకు ఉపయోగించే మందులు ఉన్నాయి. వీటిలో పారాసిటమాల్, అటోర్వాస్టాటిన్, అమోక్సిసిలిన్, మెట్‌ఫార్మిన్ వంటి ఔషధాలున్నాయి. డాక్టర్ రెడ్డీస్ లాబొరెటరీస్ విక్రయించే ఎసిలోఫెనాక్, పారాసిమాల్, ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ కాంబినేషన్ టాబ్లెట్ ధర రూ.13గా నిర్ణయించారు. ఇదే కాంబినేషన్‌తో క్యాడిలా ఫార్మాసూటికల్స్ విక్రయించే టాబ్లెట్ ధరను రూ.15.01గా ఉంటుంది.



గుండె సంబంధిత వ్యాధులున్న వారు వాడే అటోర్వాస్టాటిన్ 40 ఎంజీంక్లోపిడొగ్రెల్ 75 ఎంజీ టాబ్లెట్ ధరను రూ.25.61గా నిర్ణయించారు. విటమిన్ డీ లోపానికి వాడే కోలికాల్సిఫెరాల్ చుక్కల మందు, చిన్నారులకు వాడే సెఫిక్సిమ్ ఓరల్ సస్పెన్షన్, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ (ఒక ఎంఎల్ రూ.31.77) వంటివి కూడా ధరలు తగ్గించిన వాటిలో ఉన్నాయి. టైప్ 2 డయాబెటీస్ నియంత్రణలో కీలకమైన ఎంపాగ్లిఫ్లోజిన్, సిటాగ్లిప్టిన్, మెట్‌ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ కాంబినేషన్స్ ఒక్కో టాబ్లెట్ ధరను రూ.16.50కి పరిమితం చేశారు.

# పథకం ప్రకారమే.. మోసాల 'సృష్టి'!

### నమ్రత ముఠాలోని ఏజెంట్ కృష్ణ అరెస్టు
### మూడోరోజూ నమ్రత విచారణ
### ఏజెంట్లతో ఆర్థిక లావాదేవీలపై నజర్
### చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాతో లింకులపై దృష్టి

హైదరాబాద్ : పథకం ప్రకారమే డాక్టర్ నమ్రత మోసాల 'సృష్టి'కి తెరతీశారని గోపాలపురం పోలీసులు గుర్తించారు. ఐదు రోజుల పాటు ఆమెను కస్టడీకి తీసుకున్న పోలీసులు.. మూడోరోజు విచారణలో విస్తుబోయే అంశాలను గుర్తించినట్లు తెలిసింది. తొలిరోజు కస్టడీ సందర్భంగా.. "నాకేం తెలియదు".. "నేనెవరినీ మోసం చేయలేదు".. "నెనెలాంటి అక్రమాలకు పాల్పడలేదు".. అంటూ నమ్రత సమాధానాలివ్వగా.. పోలీసులు సాంకేతిక ఆధారాలు, కాల్‌డాటాను ఆమె ముందు పెట్టడంతో ఆదివారం పలు విషయాలను వెల్లడించినట్లు సమాచారం. సంతాన సాఫల్య దందాతో రూ.కోట్లలో కూడబెట్టిన నమ్రత.. తెలుగు రాష్ట్రాల్లోని ఖరీదైన ప్రాంతాల్లో ప్లాట్లు, స్థలాలు, ఫామ్‌హౌసలను కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పుడు ఆమె నెట్‌వర్క్‌లోని మధ్యవర్తులపై దృష్టి సారించారు. ఇప్పటికే కల్యాణి, సంతోషి అనే దళారులను కస్టడీలోకి తీసుకుని విచారిస్తుండగా.. తాజాగా విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న కృష్ణ అనే ఏజెంట్‌ను అరెస్టు చేశారు. మోసాల 'సృష్టి'లో కృష్ణ కీలక పాత్రపోషించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. విజయవాడలో టెస్ట్‌ట్యూబ్, సరోగసి వ్యవహారాల్లో కృష్ణ కీలకంగా వ్యవహరించినట్లు గుర్తించారు. అతణ్ని విచారించేందుకు గోపాలపురం పోలీసులు సిద్ధమవుతున్నారు. కర్ణాటక, ఒడిసా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోనూ నమ్రత ఏజెంట్లున్నారని, వారిని గుర్తించి, అదుపులోకి తీసుకోవాల్సి ఉందని పోలీసులు వివరించారు.

బలహీనతే బలంగా మోసాలు

పిల్లలు లేని దంపతుల బలహీనతను నమ్రత తనకు బలంగా మలచుకుని మోసాలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అక్రమార్జనతో బాగా సంపాదించాలనే ఉద్దేశంతో పిల్లలు లేని దంపతులకు సరోగసి కోసం ఒప్పించేవారని తెలుస్తోంది. సరోగసి తల్లి లేకుండానే.. ట్రాఫికింగ్ ద్వారా కొనుగోలు చేసిన చిన్నారులను దంపతులకు అప్పగించినట్లు సమాచారం. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, దళారులు అరెస్టయితే మరిన్ని వివరాలు తెలుస్తాయని పోలీసులు చెబుతున్నారు.



మా పిల్లలు సక్రమమేనా..?

సృష్టి ఫర్టిలిటీ సెంటర్ అక్రమాలు వెలుగులోకి రావడంతో.. డాక్టర్ నమ్రత సూచనలతో సరోగసి ద్వారా సంతానాన్ని పొందేందుకు సిద్ధమైన దంపతుల్లో ఇప్పుడు ఆందోళన నెలకొంది. అలాంటి వారు పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు సమాచారం. త్వరలో తమ ఒడిలోకి చేరనున్న చిన్నారులు తమ సంతానమేనా? లేక అక్రమాల 'సృష్టి'కి నిదర్శనమా? అనే సందేహాలను వారు వ్యక్తం చేస్తున్నారు.

# ఫోన్ నుంచే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు!

హైదరాబాద్ ఆగస్టు 3 :

అవకతవకలకు ఆస్కారం లేని, పారదర్శకంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే నూతన విధానం అమలుకు జీహెచ్ఎంసీ కసరత్తు వేగవంతం చేసింది. మీ సేవా కేంద్రాలకు వెళ్లకుండా మొబైల్, వెబ్ ద్వారా పౌరులు నేరుగా సర్టిఫికెట్ల కోసం నమోదు, సవరణకు దరఖాస్తు, డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించేలా అధునాతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకువస్తోంది. నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి చెక్ పెట్టడంతో పాటు సంబంధిత అధికారి పరిశీలన అనంతరమే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం (ఓఆర్‌జీఐ) పరిధిలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస)లోకి మారాలని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనకు ఇప్పటికే పురపాలక శాఖ ఆమోదం తెలుపగా సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంది. ఈ ఫైల్ డైరెక్టర్ హెల్త్ (డీహెచ్) నుంచి వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శికి వెళ్లిందని, అక్కడి నుంచి సర్కారుకు పంపాల్సి ఉంటుందని ఓ అధికారి తెలిపారు. ఏటా జీహెచ్ఎంసీ పరిధిలో 2 లక్షల వరకు జననాలు, 60 వేల నుంచి 70 వేల వరకు మరణాలు నమోదవుతున్నాయి.

మెరుగైన పౌరసేవల కోసమంటూ గతంలో తక్షణ ఆమోదం అవకాశాన్ని కల్పించారు. దీన్ని కొన్ని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు దుర్వినియోగం చేశారు. సుమారు 26 వేల నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు. ఈ తరహా అక్రమాలకు చెక్ పెట్టేలా కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌తో అనుసంధానం కావాలని రెండున్నరేళ్లుగా జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. గత ప్రభుత్వం అంగీకరించకపోవడంతో కాంగ్రెస్ సర్కారు వచ్చాక ప్రతిపాదన తిరిగి తెరపైకి వచ్చింది. జనన, మరణాల నమోదుకు ఓఆర్‌జీఐ దేశమంతటా ఏకీకృత సాఫ్ట్‌వేర్ వినియోగిస్తోంది. ఇప్పటికే దీనిని ఆంధ్రప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సాంకేతిక సేవలు అందిస్తోంది. ఆ సంస్థకు జీహెచ్ఎంసీ ఏటా రూ.5 కోట్ల వరకు చెల్లిస్తోంది. సీఎసఆర్–ఓఆర్‌జీఐ సాంకేతిక సేవలను ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

పౌరులు మొబైల్, వెబ్ ద్వారా జనన, మరణాల నమోదు, సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చు. సర్టిఫికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం. మీ సేవా కేంద్రాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఆధార్ నంబర్ ఆధారంగా నకిలీ జనన పత్రాల జారీని నిరోధించవచ్చు. సెంట్రలైజ్డ్ డ్యాష్ బోర్డు ద్వారా రియల్ టైం ట్రాకింగ్‌కు అవకాశం. దరఖాస్తు ఎవరి వద్ద ఉందనేది పౌరులు తెలుసుకోవచ్చు. సర్వీస్ కమిషన్లు, క్రీడా విభాగాలు వయస్సు నిర్ధారణ కోసం సీఎసఆర్–ఓఆర్‌జీఐలోని డేటాను పరిశీలించే వెసులుబాటు. పాస్‌పోర్టు, ఉద్యోగాలు, పాఠశాలల అడ్మిషన్లు, ఆస్తుల రిజిస్ట్రేషన్ల సమయంలోనూ సర్టిఫికెట్లు వినియోగం/పరిశీలనకు అవకాశం.

## హెచ్ఐసీసీలో సీఎం రేవంత్
# కీలక ప్రకటన !




నుభవజ్ఞులు, కార్పొరేట్ రంగ నిపుణులతో కూడిన ప్రత్యేక తెలంగాణ స్పోర్ట్స్ బోర్డు ఏర్పాటు చేసినట్టు తెలిపారు."పాత మైదానాలు పెళ్లిళ్లకు వేదికలుగా మారిపోయిన దుస్థితికి ఇక ముగింపు ఉంటుంది. స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌తో స్పోర్ట్స్ యూనివర్సిటీలు, అకాడమీలు ఏర్పాటు చేస్తాం" అని ప్రకటించారు. ఇప్పటికే తెలంగాణ రైజింగ్ %-% 2047 విజన్ డాక్యుమెంట్ లో క్రీడల కోసం ప్రత్యేక అధ్యాయాన్ని చేర్చినట్టు చెప్పారు.హైదరాబాద్ పుట్టిన దిగ్గజ క్రీడాకారులు అజారుద్దీన్, రవితాం, వీవీఎస్ లక్ష్మణ్, సిరాజ్, నిఖత్ జరీన్, దీప్తి శర్మ వంటి వాళ్లను గుర్తుచేస్తూ వారి ప్రస్థానాన్ని ప్రేరణగా పేర్కొన్నారు. 2026లో జరిగే ఖేలో ఇండియా గేమ్స్‌ను తెలంగాణలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు సీఎం తెలిపారు.ఈ సదస్సులో మంత్రి వాకిటి శ్రీహరి, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ అభినవ్ బింద్రా, రాష్ట్ర క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పలు అంతర్జాతీయ క్రీడా సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకుంది.

## సీఎం రేవంత్ ని కలిసిన చిరు.. కారణం ఏంటి?


**హైదరాబాద్, ఆగస్టు 3**

మెగాస్టార్ చిరంజీవి, ఈ రోజు సాయంత్రం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన జూబ్లీహిల్స్‌లోని అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం సుమారు రాత్రి 8 గంటల సమయంలో జరిగింది.సడెన్ గా జరిగిన ఈ భేటీపై రాజకీయ వర్గాల్లోనూ, టాలీవుడ్ ఇండస్ట్రీలోనూ వివిధ ఊహాగానాలు చర్చనీయాంశంగా మారాయి. ఈ సమావేశం టాలీవుడ్ సినీ పరిశ్రమలో ఏదైనా కీలక విషయంపై జరిగినదా? లేక పూర్తిగా మర్యాదపూర్వక భేటీ మాత్రమేనా? అన్నది ఇంకా తెలియాల్సి ఉంది.ప్రస్తుతం ఈ సడెన్ మీటింగ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, వీరి సమావేశం వెనక అసలు కారణం ఏమై ఉండొచ్చోనన్న చర్చ కూడా ఊపందుకుంది.

## యూపీలో కాలువలోకి కారు.. 11 మంది మృతి

కలిసి మృతదేహాలను వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుల్లో ఆరుగురు మహిళలు, ఇద్దరు పురుషులు, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు పేర్కొన్నారు. గాయపడిన వారికి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## కాళేశ్వరం నివేదికపై ప్రభుత్వం కీలక అడుగు



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లినీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి, లిలిన్యాయ శాఖ కార్యదర్శి, లిజనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (%+ూణ%) కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.ఈ కమిటీ లికమిషన్ నివేదికను సమగ్రంగా అధ్యయనం చేసి, దాని లిసారాంశాన్ని ఆగస్టు 4న నిర్వహించనున్న కేబినెట్ సమావేశానికి అందజేయనుంది.

## గ్యాస్ సిలిండర్ లీక్.. చెలరేగిన మంటలు

### ముగ్గురి పరిస్థితి విషమం.. ఆదిలాబాద్ జిల్లాలో ఘటన

బోథ్, ఆగస్టు 3 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పిప్పిల్‌దరి గ్రామంలో వంటగ్యాస్ సిలిండర్ లీకయ్యి మంటలు చెలరేగడంతో ఏడుగురు గాయపడ్డారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గ్రామానికి చెందిన తొడసం సోనేరావు అనే వ్యక్తి భార్య ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ పైపు లీక్ అయింది. పైపును సరిచేసే క్రమంలో మంటలు చెలరేగి సోనేరావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది చూసిన ఆయన కుమారుడు గంగాప్రసాద్, తమ్ముడు బాబురావు ఇంట్లోకి వెళ్లగా.. వారికీ మంటలు అంటుకున్నాయి.


అలాగే సోనేరావు భార్య లక్ష్మి, మరో తమ్ముడు లక్ష్మణ్, కుమారుడు శేఖర్‌లు సాయం చేయడానికి ప్రయత్నించిగా వారికీ మంటలు అంటుకున్నాయి. ఇంటి పక్కన ఉన్న మహేశ్ కూడా వీరిని కాపాడే ప్రయత్నంలో స్వల్పంగా గాయపడ్డారు. గాయపడిన వారందరినీ గ్రామస్థులు వెంటనే బోథ్ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం, తీవ్ర గాయాలపాలైన సోనేరావు, గంగాప్రసాద్, బాపురావులను మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై శ్రీసాయి ఆరా తీశారు.



# నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదు

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**కృష్ణ, గోదావరి జిల్లాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం**
**బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో అడ్డుకుంటుంది**
**22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**
**95 లక్షల రేషన్ కార్డులు, 51 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం అమలు**
**ముదిగొండ మండలం కమలాపురంలో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి, పెదమండవ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం**









**ఖమ్మం ఆగస్టు 03(అక్షరం న్యూస్)**

కృష్ణా, గోదావరి నదులలో నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ లతో కలిసి కమలాపురం గ్రామంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉంటే, గత 20 నెలల కాలంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 10 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారని అన్నారు. నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీటి ఇబ్బంది వల్ల మనం నష్టపోతున్నామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్టపోతుందని అన్నారు. గత పాలకులు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు కట్టలేదని అన్నారు. కృష్ణాపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారని డిప్యూటీ సీఎం విమర్శించారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుండి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 30 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు. గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టులను నిర్మించామని ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు క్రింద తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి నీళ్ళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేస్తే గత పాలకులు వాటిని నిర్లక్ష్యం చేశారని, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒక చుక్క నీళ్ళు ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తే నీళ్ళు క్రిందికి వెళ్ళేవి కాదని అన్నారు. రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలని అన్నారు. సముద్రంలో పోతున్నాయని ప్రాజెక్టు కట్టుకుంటే తర్వాత నీటి పంపిణి సమయంలో నీటి కేటాయింపులు లభిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రజల నీటి హక్కులు కాపాడే బాధ్యత పాలకులపై ఉందని, తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాయకులు, మంత్రి లోకేష్ తెలివిగా మాట్లాడుతున్నారని, మా ప్రాజెక్టులను పూర్తి చేసిన తర్వాత వరద నీటిలో తెలంగాణ నీటి నిల్వ అవసరాలు తీర్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లాలో 7 మండలాలు లేకుండా విభజన చట్టం జరిగిందని, ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏపి. లో కలుపుతుంటే స్పందించలేదని అన్నారు. చుక్క నీటి వాటాను కూడా తెలంగాణ రాష్ట్రం వదులుకోవడానికి సిద్ధంగా లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల పేద కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, వీరికి పది లక్షల రూపాయల పరిమితి గల ఆరోగ్యశ్రీ కార్డు కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.

ముదిగొండ మండలంలో 84 శాతం ఇండ్లకు గృహ జ్యోతి పథకం అమలు అవుతుందని అన్నారు. మానవీయ కోణంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 22 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎస్సీ ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేలా 104 యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందిస్తామని అన్నారు. కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాల జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గోదాముల ద్వారా రైతులు పండించే వరి, ఇతర పంటల స్టోరేజీ సమస్య తీరుతుందని అన్నారు. ఉగాది నుంచి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నదని అన్నారు. 500 రూపాయల బోనస్ వల్ల వరి ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి గోదాములు ఖమ్మం జిల్లాలో చాలా అవసరం పడతాయని, మరింత విస్తరణ దిశగా ప్రణాళికలు తయారు చేస్తామని అన్నారు. ముదిగొండ చుట్టు పక్కల రైతులకు ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో 51 సొంత గోడౌన్ లు ఉన్నాయని, దీంతో పాటు స్టోరేజ్ కోసం ప్రైవేట్ గోదాంలను కూడా వినియోగిస్తున్నా మని అన్నారు. ప్రతి జిల్లాలో అదనంగా గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డిమాండ్ ఉన్న చోట వెంటనే భూ కేటాయింపులు చేసుకొని అదనపు వేర్ హౌసింగ్ నిర్మిస్తున్నామని అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పెదమండవ గ్రామం ఎస్సీ కాలనీలో 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామాలలోని పేదలకు పోలీసుల ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 03(అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శంభునిగూడెం, శెట్టిపల్లి గ్రామాలలోని 100 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను రాబిన్ హుడ్ అనే స్వచ్ఛంద సంస్థ సహాయంతో కొమరారం పోలీసులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలను సందర్శించినప్పుడు కొంతమంది పేదవాళ్ళు కనీస కుటుంబ అవసరాలకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారి వివరాలు సేకరించి స్వచ్ఛంద సంస్థల సహాయంతో బియ్యం, కందిపప్పు, గోధుమ పిండి వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆదివాసి ప్రజలు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. యువత గంజాయి, మద్యపానం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. కొంతమంది ప్రజలు వాహనాల డ్రైవింగ్ పై అవగాహన లేకుండా అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ మద్యం తాగి డ్రైవ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కావున వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలియజేశారు. ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గతంలో కూడా మెడికల్ క్యాంపులు, దోమతెరలు పంపిణీ, దుప్పట్లు, సోలార్ లైట్లు, నిత్యవసర సరుకులు, యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా శంభుని గూడెం, శెట్టిపల్లి గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు మరియు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, కొమరారం ఎస్ఐ నాగుల్ మీరా మరియు గుండాల ఎస్సై సైదా రవూఫ్,పోలీస్ సిబ్బంది మరియు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అదేవిధంగా శ్రీ శివాలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకొని, అభిషేకాలు, ఇతర పూజలు నిర్వహించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనంనకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, అడుసుమిల్లి సాయిబాబు, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్ బాబు పర్యవేక్షించారు.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎన్ఎల్.సి ఇండియా లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్నకుమార్

శ్ర కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)నకు ఆదివారం ఎన్.ఎల్.సి ఇండియా లిమిటెడర్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ మోటుపల్లి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి పూజల అనంతరం వేదపండితులు మరియు అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు.

నేడు ఆలయంలో టెండర్ -కం-బహిరంగ వేలములు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో నేడు, బుధవారం రోజున ఉదయం 11.00 గం॥ల నుండి దేవస్థానమునకు చెందిన రెండు ఏసి ఫంక్షన్స్ హాల్స్ లీజుహక్కుకై ఆన్ లైన్ లో %ట్రిజూ:꞉//వఅఎవతీ.వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ లో లేదా దేవస్థాన కార్యాలయంలోను లభించును. అదేవిధంగా కొత్త కాంప్లెక్స్ లోని షాపులను, పాత కాంప్లెక్స్ లోని షాపు నెం- 01, 03, 04, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను, చీరలు ప్రోగుచేసుకునే లైసెన్సుహక్కు, పూలు, పూలదండలు అమ్ముకొనుటకు లీజులు మరియు లైసెన్సుహక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరల అమ్మకం మరియు పాత షాపు నెం-1 లోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువుల అమ్మకమునకు సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం తేది: నేడు మధ్యాహ్నం మధ్యాహ్నం 2.00 గంటలకు నిర్వహించబడును. ఇతర వివరాలకు దేవస్థాన కార్యాలయము లో కాని సంప్రదించగలరు. పై కార్యక్రమాలు దేవస్థానంలో నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి, పాలకమండలి వారు ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

# శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం ఆగస్టు 03(అక్షరం న్యూస్)**

శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సొసైటీ సభ్యులు కుటుంబ సమేతంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఖమ్మం లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ తాహశీల్దార్ దొడ్డారపు సైదులు వారి చేతుల మీదుగా శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ లోగోను, సొసైటీ విధివిధానాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా వన వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వెలుగుమట్ల పార్కులో ఒక మొక్కను నాటి వందనం సమర్పించారు. శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ, కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్, గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ, ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, రాచర్ల రాజు, అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్, ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడేల్లి సైదారావు, సమన్వయకర్త సర్వయ్య, గౌరవ సలహాదారులు పోలూరి పరశురాములు, సభ్యులు అనగా పోరల్ల కృష్ణ, కానుగుల వేణు, వరికళ్ళు లక్ష్మీనారాయణ అవునూరి అశోక్ కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.



# టాలీవుడ్‌లో షూటింగ్స్ బంద్..

హైదరాబాద్, ఆగస్ట్ 03: తెలుగు ఫిలిం ఫెడరేషన్ ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి నుంచి అంటే.. సోమవారం నుంచి టాలీవుడ్‌లో షూటింగ్స్ నిలిపి వేయాలని నిర్ణయించింది. 30 శాతం మేర జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. గత కొంత కాలంగా టాలీవుడ్ కార్మిక సంఘాల ఫెడరేషన్‌కు తెలుగు ఫిలిం చాంబర్‌కు మధ్య జీతాల విషయంలో చర్చలు నడుస్తున్నాయి. ప్రతి మూడేళ్లకు ఒకసారి తమ జీతాలు పెంచాలని కార్మిక సంఘాల ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది. అయితే మూడేళ్ల దాటినా జీతాలు పెంచకపోవడం పట్ల కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆ క్రమంలో ఇటీవల తెలుగు ఫిలిం చాంబర్ తో ఆయా సంఘాల ఫెడరేషన్ ప్రతినిధులు పలు దఫాలుగా చర్చలు సైతం జరిపారు. తాము 30 శాతం పెంచలేమని.. కేవలం 7 నుంచి 8 శాతం వరకు మాత్రమే పెంచగలమని వారికి ఫిలిం చాంబర్ ప్రతినిధులు క్లియర్ కట్‌గా స్పష్టం చేశారు. ఫిలిం చాంబర్ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలను కార్మిక సంఘాల ఫెడరేషన్ ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో ఈరోజు తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (%ఎవశ్రీబస్త్రబ ఖీఅశ్రీఎ ×అఎబర్‌తీఎ జుఎజూశ్రీశీఎవవం ఖీవసవతీఱఅశీఅ%) హైదరాబాద్‌లో సమావేశమైంది. ఈ సమావేశానికి సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌లకు చెందిన కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



ఆగస్ట్ 01వ తేదీ నుంచి తమకు వేతనాలు పెంచి ఇవ్వకుంటే షూటింగ్స్ కు హాజరుకాకూడదని నిర్ణయించారు. మరోవైపు సమాఖ్యలోని కార్మికులు ఎవరూ.. సోమవారం నుంచి సినిమాల షూటింగులు, వెబ్ సిరిస్ తదితర షూటింగ్‌లకు హాజరు కాకూడదంటూ అల్టీమేటం జారీ చేసింది. ఇది తెలుగు భాషా చిత్రాలకే కాకుండా.. హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఇతర భాషా చిత్రాలకు సైతం వర్తిస్తుందని కార్మికులకు చెందిన సమాఖ్య ప్రకటించింది. మరోవైపు ఫిలిం చాంబర్, కార్మిక సంఘాల ఫెడరేషన్‌కు మధ్య చర్చ కోసం మధ్యవర్తుల కమిటీని ఏర్పాటు చేశారు. అయితే తాజా నిర్ణయంపై తెలుగు ఫిలిం చాంబర్ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాల్సిందే.

# పుట్టినరోజు వేడుకల్లో డ్రగ్స్ మత్తు

**ఆరుగురు ఐటీ ఉద్యోగుల అరెస్టు**

**3 కార్లు, మద్యం బాటిళ్లు, డ్రగ్స్ స్వాధీనం**

**రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో ఘటన**



మొయినాబాద్‌ల, ఆగస్టు3 : రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని ఓ ఫాంహౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో డ్రగ్స్ తీసుకున్న ఆరుగురు ఐటీ ఉద్యోగులను అరెస్టు చేశారు. హైదరాబాద్‌కు చెందిన అభిజిత్ అనే ఐటీ ఉద్యోగి తన పుట్టినరోజు వేడుకల కోసం మేడిపల్లి రెవెన్యూలోని ఓ ఫాం హౌస్‌ను బుక్ చేసుకున్నాడు. శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఈ పార్టీకి అతడి మిత్రులు హాజరయ్యారు. వీరంతా కలిసి మద్యం, డ్రగ్స్‌తో విందు చేసుకుంటున్నారని సమాచారం అందుకున్న పోలీసులు ఫాంహౌసపై దాడి చేశారు.

ఈ దాడుల్లో అభిజిత్‌తో పాటు పార్టీలో పాల్గొన్న సిమ్‌సన్, పార్థు, గోయల్, యశ్వంత్, సివోడెనీస్ అనే మరో ఐదుగురు ఐటీ ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు ఫాంహౌస్ యజమానిపైనా కేసు నమోదు చేసినట్లు చేవెళ్ల ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. ఘటనా స్థలంలో 0.05 గ్రాముల ఎల్ఎస్‌డీ, 2.21 గ్రాముల హషీష్, మద్యం బాటిళ్లు, మూడు కార్లు స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి పారిపోయినట్లు సీఐ తెలిపారు.

# మార్కెట్ సెస్ రూ.40 కోట్లు ఎగవేత

**టెండరు ధాన్యంపై మార్కెటింగ్ శాఖ ఆదాయానికి గండి**

**రైస్ మిల్లర్లు, టెండరు ఏజెన్సీల మధ్య తెగని పంచాయితీ**

హైదరాబాద్, ఆగస్టు 3 : టెండరు ధాన్యం విక్రయాలతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. ధాన్యం విలువపై మార్కెటింగ్ శాఖకు రావాల్సిన ఒక శాతం పన్ను ఇంత వరకు వసూలు కాలేదు. టెండరు ఏజెన్సీలే మార్కెట్ సెస్ చెల్లించాలని రైస్ మిల్లర్లు మొండికేస్తుండగా.. ప్రభుత్వం సెస్ రద్దుచేయాలని, లేకపోతే రైస్‌మిల్లర్లే సెస్ చెల్లించాలని ఏజెన్సీలు పేచీ పెట్టాయి. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ కమిషనర్ సురేంద్రమోహన్‌కు టెండరు ఏజెన్సీలు లేఖ రాసి.. మార్కెట్ సెస్ మినహాయించాలని ఒత్తిడి చేస్తున్నాయి. ఇదే జరిగితే రూ.40 కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి వస్తుంది. ఏడాదిన్నరగా నయాపైసా చెల్లించకపోవటంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాసంగి 2022-23 సీజన్‌కు చెందిన 38 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం వేలంలో విక్రయించింది. ఇప్పటి వరకు 19 లక్షల టన్నుల పైచిలుకు ధాన్యం లిఫ్టింగ్ పూర్తికాగా.. పౌర సరఫరాల సంస్థకు రూ.4వేల కోట్ల ఆదాయం వచ్చింది.

*%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి*

ఈ టర్నోవర్‌పై మార్కెట్ సెస్ కింద ఒక శాతం(రూ.40 కోట్లు) ఆదాయం మార్కెటింగ్ శాఖకు రావాల్సి ఉంది. టెండరు నిబంధనల ప్రకారం.. ప్రభుత్వం నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఏజెన్సీలే మార్కెట్ సెస్ చెల్లించాలి. కానీ ఏడాదిన్నరలో టెండరు ఏజెన్సీలు పైసా చెల్లించలేదు. పైగా, ఇప్పుడు మార్కెట్ సెస్ ఎత్తివేయాలని ఒత్తిడి చేస్తున్నాయి. వాస్తవానికి టెండరు ఏజెన్సీలు ధాన్యం ఎత్తకుండా.. కాగితాలపైనే లావాదేవీలు నిర్వహించాయి. రైస్‌మిల్లర్ల నుంచి డబ్బులు తీసుకొని.. ధాన్యాన్ని వారికే అంటగట్టాయి. దీంతో టెండరు ఏజెన్సీల నుంచి రైస్‌మిల్లర్లు, ఇతర కంపెనీలు ధాన్యం కొనుగోలు చేసినట్లేనని, ధాన్యం కొనుగోలు చేసిన వారే సెస్ చెల్లించాలని



టెండరు ఏజెన్సీలు మెలిక పెట్టాయి. మరోవైపు, ఇదంతా ప్రభుత్వానికి, టెండరు ఏజెన్సీలకు మధ్య వ్యవహారమని, మార్కెట్ సెస్‌తో తమకు సంబంధంలేదని మిల్లర్లు వాదిస్తున్నారు. అయితే ఎత్తిన ధాన్యం విలువపై ఒక శాతం సెస్ చెల్లించాలని మార్కెటింగ్ శాఖ నుంచి మిల్లర్లకు నోటీసులు జారీ అయ్యాయి. దీనిపై మిల్లర్లు స్పందించటంలేదని తెలిసింది.

# హైస్పీడ్‌లో.. ఎలక్ట్రిక్ వాహనాలు

**రాష్ట్రంలో పెరిగిన కార్లు, ద్విచక్ర వాహనాల కొనుగోళ్లు**

**రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుతో ఊతం**

**నిర్వహణ వ్యయం తక్కువగా ఉండటంతో ఆ వైపు మొగ్గు**

**ఏడు నెలల్లో రోడ్డెక్కిన కొత్త ఎలక్ట్రిక్ వాహనాలు 50 వేలు**


హైదరాబాద్ ఆగస్టు 3: రాష్ట్ర రోడ్లపై విద్యుత్ వాహనాలు రయ్యిన దూసుకెళుతున్నాయి. విద్యుత్ వాహనాల విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా ఎలక్ట్రిక్ కార్లు కొనేవారి సంఖ్య ఏటేటా పెరుగుతున్నట్టు రవాణా శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల కొనుగోళ్లు కూడా అంతకంతకు దూసుకెళుతున్నాయి. గత ఏడు నెలల్లో రాష్ట్రంలో 50 వేలకుపైగా విద్యుత్ వాహనాలు కొత్తగా రోడ్డెక్కాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం మినహాయించడంతో కొనుగోళ్లు పెరుగుతున్నాయని.. ఇప్పటివరకు రూ.369.27 కోట్ల మేర పన్ను మినహాయింపు లభించిందని రవాణాశాఖ వర్గాలు తెలిపాయి.

పన్ను మినహాయింపులతో తగ్గిన 'ఆన్ రోడ్' ధరలు

పర్యావరణహిత హైదరాబాద్ లక్ష్యంగా ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ రుసుము మినహాయింపు నిర్ణయం తీసుకుంది. 2024 నవంబరు 16వ తేదీ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. దీనితో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల్లో పెరుగుదల కనిపిస్తోంది. సాధారణంగా కేటగిరీని బట్టి వాహనం ధరలో 12 శాతం నుంచి 20 శాతం వరకు రోడ్ ట్యాక్స్ (లైఫ్ ట్యాక్స్)గా చెల్లించాలి. వాణిజ్యేతర వాహన కేటగిరీలో ఎక్స్ షోరూం ధర రూ.5లక్షల్లోపు ఉన్న కార్లకు రోడ్ ట్యాక్స్ 13 శాతం, రూ5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ధర ఉంటే 14 శాతం, రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల్లోపు వాహనాలకు 17 శాతం, రూ.20 లక్షల కంటే ఎక్కువ ధర ఉండే వాహనాలకు 18 శాతం రోడ్ ట్యాక్స్ వసూలు చేస్తారు. తాత్కాలిక, శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం కార్లకు రూ.2500 నుంచి రూ.5 వేల వరకు.. ద్విచక్ర వాహనాలకు రూ.500-800 వరకు చార్జీ ఉంటుంది. ఈ క్రమంలో రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీల మినహాయింపుతో.. ఒక్కో కారుపై కనిష్టంగా రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు 'ఆన్ రోడ్' ధర తగ్గుతోంది. కొత్త సాంకేతికతలతో వస్తున్న విద్యుత్ వాహనాల మైలేజీ ఎక్కువగా ఉంటోంది. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 250 కిలోమీటర్ల నుంచి 600 కిలోమీటర్ల వరకు ప్రయాణించే కార్లు.. 40 కిలోమీటర్ల నుంచి 200 కిలోమీటర్ల వరకు ప్రయాణించగల ద్విచక్రవాహనాలు అందుబాటులోకి వచ్చాయి. విద్యుత్ చార్జింగ్‌తో నడవడం, ఇతర నిర్వహణ వ్యయాలు పెద్దగా ఉండకపోవడం కూడా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరగడానికి కారణమవుతోంది.

50 వేల వాహనాలు.. 369.27 కోట్ల మినహాయింపు..

నవంబరు 16 నుంచి జూన్ 30 వరకు ఏడున్నర నెలల్లో రాష్ట్రంలో అన్ని కేటగిరీల విద్యుత్ వాహనాలు కలిపి 50 వేలకుపైగా రిజిస్ట్రేషన్ జరిగాయి. వీటన్నింటికీ కలిపి రూ.369.27 కోట్ల మేర పన్ను మినహాయింపు లభించింది. అందులో 9,058 వ్యక్తిగత (నాన్ ట్రాన్స్‌పోర్ట్) విద్యుత్ కార్లకు సంబంధించి రూ.302.12 కోట్ల పన్ను, రుసుముల మినహాయింపు లభించింది. ఇది మొత్తం మినహాయింపులలో 82 శాతం కావడం గమనార్హం. '2017 నుంచి 2024 వరకు ఈ స్థాయిలో విద్యుత్ కార్ల రిజిస్ట్రేషన్ జరగడం ఇదే ప్రథమం. అది కూడా ఏడు నెలల్లోనే జరిగాయి' అని రవాణా శాఖ అధికారి ఒకరు పేర్కొన్నారు. ఇక 37 వేల విద్యుత్ ద్విచక్ర వాహనాలకు సంబంధించి రూ.43.82 కోట్లు పన్ను, రుసుము మినహాయింపు దక్కింది. వాణిజ్య పరంగా వినియోగించే విద్యుత్ కార్లు, ఆటోలు, సరుకు రవాణా వాహనాలు, బస్సుల రిజిస్ట్రేషన్లు కూడా గతంతో పోలిస్తే పెరిగాయి.




# విత్తన ధ్రువీకరణ సంస్థలో 20 కోట్లకు తేలని లెక్కలు

హైదరాబాద్, ఆగస్టు 3 : రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ (సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ)కి మంజూరుచేసిన రూ.20 కోట్ల నిధుల వినియోగంపై లెక్కలు తేలటంలేదు. విత్తన నాణ్యత తనిఖీ, ధ్రువీకరణకు వినియోగించాల్సిన ని?ధులను దారి మళ్లించినట్లు 'ఏజీ ఆడిట్'తో వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు ఏజీ కార్యాలయం నుంచి సంస్థ ఎండీ వివరణ కోరుతూ రెండుసార్లు లేఖలు రాయగా వాటిని బుట్టదాఖలు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.13.74 కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ.6.54 కోట్లు కలిపి రూ.20.28 కోట్లు విత్తన ధ్రువీకరణ సంస్థకు మంజూరు చేస్తే.. వాటిని విచ్చలవిడిగా ఖర్చు చేసినట్లు ఏజీ ఆడిట్‌లో తేలింది. రైతు సమన్వయ సమితికి కోటి రూపాయలు అప్పనంగా ఇచ్చేశారు. వరంగల్‌లో ధ్రువీకరణ సంస్థ భవనం నిర్మించకముందే కాంట్రాక్టర్ ఖాతాకు రూ.95 లక్షల నగదు బదిలీ చేశారు. అధికారుల సొంత వాహనాల కోసం రూ.12 లక్షలు ఖర్చు చేశారు. రూ.28 లక్షలు పెట్టి కొన్న విత్తన రథం బస్సు (స్వరాజ్ మజ్దా) మూలనపడింది. 'ఇస్టా కాంగ్రెస్' (ఇంటర్నేషనల్ సీడ్ టెస్టింగ్ అసోసియేషన్) అనే ఒక ప్రైవేటు సంస్థ సదస్సుకు ప్రభుత్వ సొమ్ము ఖర్చు, ఎలాంటి టెండర్లు పిలవకుండా 'ఎగ్జోటిక్ ఈవెంట్స్ కంపెనీ'కి రూ.2 కోట్లు బదిలీ చేసిన అంశాలపై ఏజీ ఆడిట్ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

గడిచిన పదేళ్లలో రాష్ట్ర రాజధానిలోని పేరెన్నిక గల స్టార్ హోటళ్లలో 14 సదస్సులు నిర్వహించారు. కాగా, విత్తన ధ్రువీకరణ విస్తీర్ణం 2014-15లో 2.80 లక్షల ఎకరాలు ఉంటే 2023-24కు వచ్చేసరికి లక్ష ఎకరాలకు పడిపోయింది. రోజు రోజుకు విత్తన ధ్రువీకరణ విస్తీర్ణం తగ్గిపోతుంటే అవసరంలేకపోయినా సూర్యాపేట, వనపర్తి, సిద్దిపేటలో రూ.5.20 కోట్లతో డివిజన్ కార్యాలయాల కోసం భవనాలు నిర్మించారు. ఇప్పుడవి నిరుపయోగంగా ఉన్నాయి. ఒక్క అధికారిని కేటాయించకపోగా ఒక్క ఎకరానికి కూడా ఇంతవరకు సీడ్ సర్టిఫికేషన్ ఇవ్వలేదని తనిఖీలో




తేలింది. కరీంనగర్‌లో కోటి రూపాయలతో నిర్మించిన విత్తన పరీక్షల ల్యాబ్ మూతపడింది. రాజేంద్రనగర్‌లో రూ.10 కోట్లతో నెలకొల్పిన అంతర్జాతీయ ఇస్టా విత్తన పరీక్ష ల్యాబ్ కూడా సాధారణ పరీక్షలకే పరిమితమైనట్లు ఏజీ ఆడిట్‌లో తేటతెల్లమైంది. గతంలో ప్రైవేటు వ్యక్తులతో ఆడిట్ చేయించి కప్పి పెట్టిన విషయాలు... ఏజీ ఆడిట్‌లో బహిర్గతమయ్యాయి. సీడ్ కార్పొరేషన్‌తో పాటు ప్రైవేటు విత్తన కంపెనీలు ఉత్పత్తి చేసే విత్తనాల నాణ్యతను తనిఖీ చేసి, ధ్రువీకరించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించటంలో కీలకపాత్ర పోషించాల్సిన విత్తన ధ్రువీకరణ సంస్థలో పలు అవకతవకలు వెలుగుచూడటం చర్చనీయాంశంగా మారింది.

# ఉత్తరప్రదేశ్‌లో వరదలు

**రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేని వానలు.. 17 జిల్లాలు జలమయం**

**ప్రమాద స్థాయిని దాటిప్రవహిస్తున్న పలు నదులు**

**నీట మునిగిన వందలాది గ్రామాలు**

**ప్రయాగ్‌రాజ్‌లో 15 వేల ఇళ్లలోకి నీరు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

లఖ్‌నవూ, ఆగస్టు 3: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్‌లోని పలు జిల్లాలను వరదలు ముంచెత్తాయి. వందలాది గ్రామా లు, కొన్ని నగరాలు పూర్తిగా నీట మునిగాయి. జన జీవనం స్తంభించిపోయింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, సహాయక సిబ్బంది రంగంలోకి దిగి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కాన్పూర్‌నగర్, లఖింపూర్ ఖేరీ, ఆగ్రా, ఔరారియా, చిత్రకూట్, బల్లియా, బండా, ఘాజీపూర్, మీర్జాపూర్, ప్రయాగ్‌రాజ్, వారాణసీ, చందౌలీ సహా 17 జిల్లాలను వరదలు ప్రభావితం చేశాయి. గంగా, యమునా, రామగంగా, గోమతి సహా పలు నదులు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్, వారాణసీ నగరాలు పూర్తిగా నీట మునిగాయి. ఒక్క ప్రయాగ్‌రాజ్‌లోనే 15 వేల ఇళ్లలోకి వరద నీరు చేరింది. పలు ప్రాంతాల్లో పీకల్లోతు వరద నీటిలో సురక్షిత ప్రాంతాలకు చేరేందుకు అక్కడి జనం పడుతున్న ఇబ్బందుల తాలుకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'వరదలతో 37 తహసీళ్లలోని 402 గ్రామాలకు చెందిన 84,392 మంది ప్రజలు ప్రభావితమయ్యారు.

47 వేలకు పైగా మందికి తక్షణ సాయం అందించాం. క్షేత్రస్థాయిలో సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. 493 పడవలు, బోట్ల ద్వారా ఆహారం ప్యాకెట్లు, అవసరమైన సామగ్రిని పంపిణీ చేస్తున్నాం' అని విపత్తు నిర్వహణ కమిషనర్ భానుచంద్ర గోస్వామి ఓ ప్రకటలో తెలిపారు. మంత్రి స్వతంత్రదేవ్ సింగ్ హమీర్‌పూర్‌లోని వర ద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. సహాయక శిబిరాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఇక రాబోయే 24 గంట ల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు ప్రకటించారు. వరదల నేపథ్యంలో సర్కారుపై ప్రతిపక్ష నేత, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టును బీజేపీ అపహాస్యం చేసిందని విమర్శించారు. 'ప్రయాగ్‌రాజ్‌లో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినా అక్కడి ప్రజలకు వరద ముంపు కష్టాలు తప్పలేదు. బీజేపీ నేతల అవినీతిని అక్కడి నీటి గుంతలే స్పష్టం చేస్తున్నాయి. స్మార్ట్ సిటీ భావనపై నీళ్లు చల్లిన కాషాయ పార్టీ నేతలు తమ పడవల్లో ఎక్కడికో అదృశ్యమయ్యారు?' అంటూ 'ఎక్స్'లో ఎద్దేవా చేశారు.





## ఆగస్టు 13న చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 3/అక్షరం న్యూస్ :-**

వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్ కల్వల గ్రామ కమిటీ నిర్మాణం విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షులుగా సంగా సంపత్,ఉపాధ్యక్షులు చింతల రాములు,ప్రధాన కార్యదర్శి ముప్ప పెద్ద రవి,కార్యదర్శి బాదావత్ రమేష్,కోశాధికారి పెదగాని కొమురయ్య, కందుకూరి స్వప్న,గౌరవ సలహాదారులు బొగ్గుల నాగయ్య, మార్గం లింగయ్య, కృపాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మాచర్ల రమేష్, లింగాల వెంకన్న,బొడ్డు అరుణ, లు గా ఎన్నుకున్నారు. మరియు ఆగస్టు 13వ తారీకు చలో హైదరాబాద్ జరిగే భారీ బహిరంగ సభను వికలాంగులు, వృద్ధులు వితంతువులు,అధిక సంఖ్యలో పాల్గొని 2000 వేల పెన్షన్ 4000 రావాలని 4000 వేల పెన్షన్ 6000 కావాలని ఆ యొక్క సభను విజయవంతం చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపాక శంకర్ పిలుపునిచ్చారు.

## చెట్టుతో స్నేహం చేస్తే సమాజానికి భవిష్యత్ తరాలకు ఉపయోగం

### - మేకల మారుతి యాదవ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 03 అక్షరం న్యూస్:**

చెట్టుతో స్నేహం చేస్తే సమాజానికి భావితరాలకు ఉపయోగంగా ఉంటుందని సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్ అన్నారు. ఆదివారంసింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా సెంటినరీకాలనీ లో గౌడ సత్తయ్య సహకారంతో చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపి టు లో పనిచేసిన పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తయ్య ఇప్పటికే మార్కెట్ లో అనేక చెట్లు నాటడమే కాక గార్డ్ కూడా ఏర్పాటుచేసి రోజు తనే స్వయంగా నీళ్లు పోస్తూ వాటి రక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న సత్తన్న కి సింగరేణి యువ బలగం తరఫున అభినందనలు తెలుపుతూ జీవితంలో అత్యంత అందమైన సంబంధాలలో స్నేహం ఒకటి. ఎలాంటి రక్తసంబంధం లేకుండా ఒకరి కోసం ఒకరు అన్నట్టు జీవించేలా చేసేదే స్నేహబంధం అలాంటి స్నేహాన్ని చెట్టుతో చేయడం అంటే ఒకరికొకరు తోడుగా జీవించడం, పరస్పరం సహాయం చేసుకోవడం. చెట్టు మనకు నీడను, పండ్లను, గాలినీ ఇస్తుంది, మనం చెట్టును సంరక్షించాలి, అది పెరగడానికి సహాయం చేయాలి అలాగే చెట్ల ప్రాముఖ్యతను గుర్తించి, మనం ప్రతి ఒక్కరం చెట్లను నాటడం మరియు వాటిని సంరక్షించడం ద్వారా మన పర్యావరణాన్ని కాపాడుకోవాలి. మనం ఒక చిన్న చెట్టును నాటినప్పటికీ, అది మన సమాజానికి మరియు భవిష్యత్ తరాల వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బుడిగే క్రాంతి, గౌడ సత్తయ్య, కోమకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పురస్కారం

### - రామగిరి కిల్లా కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తకు అరుదైన గౌరవం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 03 అక్షరం న్యూస్:**

మార్కెట్ ఆధారిత వ్యవసాయం మరియు పంటల సాగు అనే అంశం మీద పరిశోధన నిర్వహించినందుకు ఆదివారం హైదరాబాదులో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నానకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,భారత వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూఢిల్లీ, డైరెక్టర్ జనరల్, డాక్టర్ మంజీత్ లాల్ జెట్, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దస్ జానయ్య ల చేతుల మీదుగా కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా లో పనిచేస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ తాటికొండ వినోద్ కుమార్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా పురస్కారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్ కు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు పలువురు అభినందనలు తెలిపారు.

## వసంతంగా ముగిసిన నీట్ పీజీ ప్రవేశ పరీక్ష



**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 03 అక్షరం న్యూస్:**

భారీ బందోబస్తు నడుమ మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పిజి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రంలో 99 మంది విద్యార్థులకు గాను 87 మంది హాజరు కాగా 12 మంది గైర్హాజరైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ తెలిపారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన అనంతరమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. రామగిరి ఎస్ఐ టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# తగ్గిపోతున్న రైతుల సంఖ్య

## వారసత్వ వ్యవసాయానికి విముఖత

### వ్యవసాయం వదిలి ఇతర రంగాలకు ప్రయాణం. ఖర్చులు పెరగడం, ఆదాయం లేకపోవడం ముఖ్య కారణం

**సుల్తానాబాద్, అక్షరం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు3, (మహమ్మద్ యూసుఫ్ అలీ )**

రైతు కుటుంభాలు ఒకప్పుడు గ్రామాల్లో అత్యంత ప్రఖ్యాతి పొందిన కుటుంబాలుగా విలసిల్లేవి, అప్పట్లో ఊరంతా పొలాలుగా, ఎటు చూసినా పచ్చదనమే, గ్రామాలన్నీ పచ్చగా మెరిసేవి, రైతుల కష్టానికి విలువ ఉండేది. తాము వ్యవసాయం చేసుకునే రైతులమని గర్వంగా చెప్పుకునే వారు. ప్రజల్లో కూడ రైతులంటే గౌరవం ఉండేధి. కానీ కాలక్రమేణా, పరిస్థితులు మారిపోయాయి. యువత వ్యవసాయం వదిలి పట్టణాల్లో ఉద్యోగాల కోసం వెళ్లిపోతున్నారు. వానలు సరిగ్గా పడటం లేదు. ఎరువుల ధరలు పెరిగాయి. సాగు సమయమంతా వ్యవసాయ పనుల్లో ఒళ్ళుహూనం చేసుకున్నా, పంట కోతకు ముంధు వాతావరణ పరంగా ఇబ్బందులు ఎదురవడం ఇలా ఎన్నో సమస్యలను భరిస్తూ వ్యవసాయాన్ని కొనసాగించినా చివరకు పంటకు తగిన ధర రాకపోవడం వల్ల రైతులు అప్పుల్లో కూరుకు పోవడం, కొందరు అప్పుల భాదలు తట్టుకోలేక ఆత్మ హత్యలకు పాల్పడటం తరచుగా వింటూనే ఉంటాం.ఇదే క్రమం లో తెలుగు రాష్ట్రాల్లో రైతు కుటుంబాల్లో పుట్టిన పిల్లలు వ్యవసాయాన్ని కొనసాగించకుండా ఇతర రంగాల వైపు వెళుతున్న దృష్ట్యా, ఉన్న భూములను కౌలు కు ఇస్తూ, ఏధో రకంగా నెట్టుకు వస్తున్నారు. తద్వారా వ్యవసాయ రంగం గణనీయంగా మార్పును చవిచూస్తోంది. ఇది రాష్ట్రాల ఆహార భద్రతకే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పై కూడ ప్రభావం చూపే అంశం కాబోతుంది. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2021%-%22 సొసియో-ఎకనామిక్ అవుట్‌లుక్ ప్రకారం, రాష్ట్రంలో 70.6 లక్షల వ్యవసాయ హెూల్డింగ్స్ ఉన్నప్పటికీ, మధ్యతరహా,పెద్ద స్థాయి భూస్వామ్య రైతుల సంఖ్య 9.8% నుంచి 7.1% కు తగ్గినట్లు నమోదైంది. ఇది రైతు కుటుంబాల వారసులు వ్యవసాయంలో కొనసాగకుండా ఇతర వృత్తులను ఎంచుకుంటున్నసంకేతం. ఆంధ్రప్రదేశ్‌లో మరింత ఆందోళనకరమైన గణాంకాలు వెలుగు చూస్తునాయి 2014లో 24.25 లక్షల కౌలు రైతులు ఉండగా, 2021 నాటికి ఈ సంఖ్య 16 లక్షలకు పడిపోవడం ద్వారా సుమారు 33 శాతం తగ్గుదల నమోదైంది. వ్యవసాయ ఆదాయంలో స్థిరత్వం లేకపోవడం. అధిక పెట్టుబడి తక్కువ లాభం, మార్కెట్, సాగునీటి సమస్యలు, మద్దతు ధరల లోపం లాంటి విషయాల ద్వారా వ్యవసాయం వైపు మొగ్గ తగ్గుతుందనెధి కూడ ఒక కారణం. రైతు కుటుంభాలలో వారి పిల్లలు రైతులు గా జీవనం సాగించేందుకు అంతగా ఇష్ట పడటం లేధు. ఒకప్పుడు వ్యవసాయ కూలీలకు కొధవ ఉండేధి కాధు, కానీ ఇప్పుడా పరిస్తితి లేధు, పక్క రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీలే ఎక్కువగా పొలం పనుల్లో కనబడుతున్నారు. స్థానిక రైతు కూలీల పిల్లలు ఎంతో కొంత చదువులు చదివి ఉద్యోగాల కోసం పట్టణాల వైపు ప్రయాణం సాగిస్తున్నవారే ఎక్కువ. ఇక ఇంజనీరింగ్, ఇతరత్రా పై చదువులు చదివిన రైతుల పిల్లల గురించి ప్రత్యేకంగా చెయ్యాల్సిన అవసరం లేధు, కనీసం పండుగలకు కూడ ఊరు బాట పట్టడం ఇష్టం లేనట్లు గా పట్టణాలకు అలవాటై పోతున్నారు. ఒక వైపు విద్యాభివృద్ధి లో భాగంగా వలస వెళ్ళే వారి సంఖ్య పెరుగుతుందని సంతోష పడాలా లేక రైతుల సంఖ్య తగ్గి వ్యవసాయం తగ్గుముఖం పడుతుందని ఆందోళన చెందాలో అర్థం కానీ విషయం. రైతుల సంఖ్య తగ్గడం ద్వారా పంట ఉత్పత్తులు తగ్గే అవకాశముంది. దీనివల్ల ఆహార ధరలు పెరిగే పరిస్థితులు రావచ్చు, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం పడే ఆస్కారం ఉంది. ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ





చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయం పట్ల యువతలో విశ్వాసం పెంపొందించేందుకు టెక్నాలజీ ఆధారిత శిక్షణల తో పాటు ధరల స్థిరత్వం, పంట బీమా, వ్యవసాయ రుణాలపై సహాయం వంటి చర్యలు వేగవంతం చేయాలి. రైతు పిల్లలకు ప్రత్యేక ప్రోత్సాహకాల తో పాటు ప్రత్యేక పథకాలు తీసుకురావాల్సిన అవసరం కూడ ఉంధి తద్వారా రైతులు వ్యవసాయం లో తమ భవిష్యత్తు ను సుస్థిరం చేసుకోవచ్చనే నమ్మకం కలుగుతుంది. రైతుల పిల్లలు వ్యవసాయం వైపు మరలక పోవడం ఒక ఆర్థిక, సాంస్కృతిక హెచ్చరిక. ప్రభుత్వాలు, విద్యా సంస్థలు, రైతు సంఘాలు కలిసి వ్యవసాయాన్ని ఆకర్షణీయ రంగంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 968 టీఎంసీల నీటి వాటా వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం

**..... రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**బనకచర్ల ప్రాజెక్టు ను అన్ని దశలలో అడ్డుకుంటాం**
**తుమ్మిడి హెట్టి , ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం**
**3 కోట్ల 17 లక్షల జనాభాకు నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ సరఫరా**
**పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు**
**3 బ్యారేజీలు లేకుండా రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి**
**రామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషి**
**రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్**

**పెద్దపల్లి ఆగస్టు-03 అక్షరం న్యూస్**

గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో లిమంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మురు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి, మద్దిరాల , తొట్యాల పురం మొదలగు గ్రామాలకు, 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం శ్రీధర్ బాబు గారి సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం, నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు అందించలేదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన



నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని అన్నారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు. గత ప్రభుత్వం దోపిడి చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ, నీటీ పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని అన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం, పెద్దపల్లి ఉన్నాయని, ఇక్కడ సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 85% జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. లిలిఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులుగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు , ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ పంపిణీ చేస్తామని అన్నారు. లిమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేస్తే మన ప్రాంతంలో ఒక ఎకరా కు సాగు నీరు ఇవ్వలేదని విమర్శించారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతు ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని రావాలని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని , ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు. లారీ యాజమాన్యులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. లిలిమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. లిలిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,లి గత ప్రభుత్వం 17ఎల్, 27 ఎల్ ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించే ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశామని, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యం అవుతుందని అన్నారు. లిలిరామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,లి ప్రజల చిరకాల వాంచ రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ప్రాంతంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మించాలని కోరారు. స్థానికంగా ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ్య గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.



# 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు జారీ



**.... రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**లిలిపత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు**

**లిలిబనకచర్ల ప్రాజెక్టు ను అన్ని దశలలో అడ్డుకుంటాం**

**లిలిధర్మపురి లో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధులు మంజూరు**

**లిధర్మారం మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-03 అక్షరం న్యూస్**

ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతనంగా 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ధర్మారం మండలంలోని మార్కెట్ యార్డులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, లతో కలిసి 45 కోట్ల 15 లక్షలతో నిర్మించే ఐటీఐ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, 1092 పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి సమర్థత మారు పేరు తుమ్మల నాగేశ్వర రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులుగా రావడం అదృష్టమని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు.ధర్మపురి నియోజకవర్గానికి తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. 1984 లో ఎన్.ఎస్.యూ.ఐ నాయకునిగా 40 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారని, పార్టీ కార్యకర్త నుంచి రాష్ట్ర కేబినెట్ మంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి గా నేడు లక్ష్మణ్ ఉన్నారని , ఆయన కోరిన ప్రతి అంశం పూర్తి చేస్తామని అన్నారు.

ధర్మపురి నియోజకవర్గం సమీపంలో గోదావరి నది పారుతున్నా ఇక్కడ ప్రాజెక్టు కట్టలేదని అన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసామని అన్నారు. బోమ్మరెడ్డి పల్లి గ్రామం దగ్గర మైనర్ కాల్వ పెండింగ్ పనుల పూర్తి 5 కోట్ల రూపాయల, ఎస్సారెస్పీ స్టేజి 1 మేడారం లింక్ కేనాల్ పూర్తి చేసేందుకు 3 కోట్ల 26 లక్షలు, యశ్వంత్ రావు పూర్ చెరువు పూడికతీత పనులకు అవసరమైన నిధులు, ధర్మారం లో ఉన్న 6 లిఫ్ట్ నిర్వసణ, మరమ్మత్తు పనులకు 82 లక్షలు, అక్కెపల్లి లిఫ్ట్ పెండింగ్ పనులకు నిధులను మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి వాటర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాల ట్రిబ్యునల్, ఏపీ పునర్విభజన చట్టం కు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.

ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేశామని , ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రాంతంలో అదనంగా 9600 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 19480 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 84% జనాభా కు ఉచితంగా సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. లిలిఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి పార్టీ కార్యకర్త నుంచి మంత్రి వరకు స్థానిక లక్ష్మణ్ కుమార్ ఎదిగారని అన్నారు. ధర్మపురి అభివృద్ధి కోసం అవసరమైన అన్ని పనులు మంజూరు చేస్తామని అన్నారు. గతంలో విధ్వంసం జరిగిన పాలనను గత 20 నెలల కాలంలో గాడిలో పెడ్తున్నామని అన్నారు. నీటిపారుదల శాఖ లో 10 వేల కోట్ల విద్యుత్ బకాయిల, 40 వేల కోట్ల బిల్స్ బకాయి పెట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశగా శక్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వాదం అందించాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఏ పని ఉన్నా తాను తీసుకుర్ఘుటానని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని అన్నారు. వరి, పత్తి, మిర్చి పంటలతో రైతులకు నష్టం వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం దేశం లక్షల కోట్లు ఖర్చు చేసి ఆయిల్ కొంటున్నామని, సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. లిమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి నూతన రేషన్ కార్డుల జారీ తో పాటు ప్రస్తుతం ఉన్న కార్డులలో నూతన సభ్యుల నమోదు జరుగుతుందని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నమోదు చేసి రైతు పండుగ చేశామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. శ్రావణ మాసంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగ జరుగుతుందని అన్నారు. మహిళలు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం చేస్తే 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గురుకులాలో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.లిలిమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,లి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో పేదల సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. మంత్రులను కోరిన వెంటనే సమయం అందించారని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో తనకు లీడ్ ధర్మారం మండలం ఇచ్చిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను నిర్మిస్తామని మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు మాట ఇచ్చి తప్పారని, అసెంబ్లీ లో మాజీ సీఎం కేసిఆర్ సైతం ప్రకటించారని అన్నారు. మా ప్రాంతం నుంచి నీళ్ళు ఇతర ప్రాంతాలకు తరలించారని, ఇక్కడ రైతుల పక్షాన అనేక పోరాటాలు చేసినప్పటికీ పనులు చేయలేదని అన్నారు. ధర్మపురి ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వాలని పోరాటాలు చేస్తే గత ప్రభుత్వాలు అణిచివేసాయని అన్నారు. వ్యవసాయం పై ప్రజలు అధికంగా ఆధారపడి ఉంటారని అన్నారు. వెల్గటూర్, ధర్మారం చివరి ఆయకట్టు నీరు వచ్చేలా ప్లాన్ చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ 10 లక్షల మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముత్తునూరు లిఫ్ట్ మోటార్లు కాలిపోయాయని, 82 లక్షలు మరమ్మత్తు కోసం మంజూరు చేయాలని, 1200 ఎకరాల ఆయకట్టు నీరు వస్తుందని అన్నారు. బొమరెడ్డిపల్లి కాల్వ 60 శాతం పూర్తి చేశామని, 7 నుంచి 8 కోట్ల మంజూరు చేస్తే 8 గ్రామాలకు నీరు అందుతాయని అన్నారు. ఎస్సారెస్పీ మేడారం అనుసంధానం ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన కోరారు. యశ్వతరావు పేట చెరువు పూడికతీత పనులు పూర్తి చేయాలని అన్నారు. గత ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేయలేదని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా , రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, అదనపు కలెక్టర్ డి.వేణు, పెద్దపల్లి ఆర్.డి.ఓ బి. గంగయ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగాల ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా-ఆలయ చైర్మన్ రమేష్





**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నూతనంగా ఏర్పడిన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చైర్మన్ మరియు కమిటి బాధ్యతలు స్వీకరించిన నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి కమిటీ సంపూర్ణ నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పుదారి రమేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం అను నిత్యం కష్టపడుతూ భక్తులకి ఏలాంటి ఇబ్బంది కలగ కుండా పనిచేస్తానని అన్నారు. ఆలయ ధర్మకర్తలుగుమ్ముల వెంకటేష్, బుద్దె రవి,రాపాక రాయకోటి, గొనె రాజిరెడ్డి, దేవి లావణ్య, మెరుగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కాంతరెడ్డి ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్లు మద్దుల గోపాల్ రెడ్డి, రాంమోహన్ రావ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు ప్రాణాపాయ స్థితిలో వ్యక్తి హుటాహుటిన హాస్పిటల్ తరలింపు

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 03(అక్షరం న్యూస్ )**



ఇందుర్తి గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి తలకు తీవ్ర గాయం అవడంతో వ్యక్తి అపస్మరక స్థితిలోకి వెళ్ళాడు వెంటనే వ్యక్తిని వైద్యం కోసం హాస్పిటల్ కి తరలించారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన మామిడి సంపత్ (43) గోదావరిఖనిలో స్థిరపడ్డారు. రోజు వారి కూలీగా పని చేస్తూ జీవనోపాధి సాగిస్తు కుటుంబాన్ని పోషించుకుంటు న్నారు ఈ తరుణంలో. గూడెం గ్రామంలో. పిన తండ్రి మొదటి వర్ధంతికి హాజరై తిరిగి వెళుతున్న క్రమంలో కూతురుని పోత్కపల్లిలో ట్రైన్ ఎక్కించడానికి వెళుతుండగా ఇందుర్తి మూల మలుపు వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డుపై చెట్లు అదికంగా ఉండటంతో రెండు బైక్ లు డీ కొన్న సంఘటనలో సంపత్ కి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్తితి విషమించడంతో క్షతగాత్రుణ్ణి జమ్మికుంట హాస్పిటల్ కి తరలించారు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పరిస్తితి విషమించడంతో మెరుగైన చికిత్స వరంగల్ తరలించారు. 24గంటలు గడిస్తే గానీ చెప్పలేమని వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్వతమయ్యారు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబ సభ్యులు వినిపిస్తున్న పేరు అందర్నీ కంటతడి పెట్టించింది వెంటనే పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రామగిరిఖిలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తాం

**-రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 03 అక్షరం న్యూస్:**



ఉమ్మడి కమాన్ పూర్ మండలంలోని రామగిరి ఖి లాను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు అలాగే మంథని నియోజకవర్గాన్ని శాంతి యుత నియోజకవర్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తుందని ఎవరైనా అశాంతికి గురి చేస్తే వారికి పుట్టగతులు ఉండవు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హెచ్చరించారు. ఈ మేరకు శనివారం రాత్రి కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభినందన సభ సభ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం ఎవరి చుట్టం కాదు వారి పని వారు చేసుకోబోతుందని ఎవరైనా గ్రామాల్లో అలజడి సృష్టిస్తే వారిని పోలీసులు క్షమించారని అన్నారు. గతం సర్కారు హయాంలో వైనాల రాజును మద్దెల రాజయ్యను మరో ఎందరినో ఇబ్బందులకు గురి చేసిన దాఖలాలు ఉన్నాయని ఈ సర్కార్లో ఎవరిని ఇబ్బందుల గురి చేయమని అన్నారు. కష్టపడ్డ వారికే కాంగ్రెస్లో పదవులు ఉంటాయని ముందే చెప్పామని దీనికి ఉదాహరణగా కమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా వైనాల రాజుకు అలాగే వైస్ చైర్మన్ గా మధ్యల రాజయ్య తో పాటు డైరెక్టర్ పదవులు ఇవ్వడం జరిగిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో అవకాశం ఇవ్వడం జరుగుతుందని వారిని గుర్తించామని త్వరలోనే శ్రీ ఆది వరహాస్వామి పాలక మండలిని ప్రకటిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఓటు వేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు. కమాన్ పూర్ నుండి పెంచికలపేట వరకు అలాగే మండల వాగు బ్రిడ్జి పనుల కు ఒక్కో దానికి నాలుగు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. అలాగే రామగిరి కిలాను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా పూర్తిస్థాయిలో తీర్చిదిద్దామని దీనికిగాను కేంద్రం నుండి కూడా నిధులు తెప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇది దివ్య ఔషధాల మొక్కలకు నిలయంగా మారిందని అన్నారు. కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో అధునాతనమైన మార్కెట్ యార్డ్ తో పాటు మార్కెట్ భవనాన్ని త్వరలోనే నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు. కమాన్ పూర్ లో గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కమాన్ పూర్ మండలంలో గుండారం రిజర్వాయర్లో టూ టీఎంసీ ఎల్లంపల్లి నుండి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం దాన్ని పెంచే యోచన లో ప్రభుత్వం ఉందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులే చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంథని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు డైరెక్టర్లు మాజీ ఎంపీపీ మారుతి, ఏఎంసీ సెక్రెటరీ సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, చొప్పరి సదానందం, నడిపల్లి సూరజ్ రావు, వైనాల వినోద్, డైరెక్టర్లు గుమ్మడి వెంకన్న, అబ్దుల్ రఫీ, గుగులోతు ప్రవీణ్ కుమార్, పుల్లెల కిరణ్ ఆర్ఎల్లి శ్రీనివాస్, ముసుగుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య, సిద్ధం మురళీకృష్ణ, బి బుచ్చారావు, గుండా భాస్కర్, సురభి జగన్మోహన్రావు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీస్ ఇచ్చిన స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వం

**మధ్యాహ్నం భోజన కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు -ఆగస్టు15 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 03 అక్షరం న్యూస్**



సమ్మె నోటీస్ ఇచ్చి నెల రోజులు గడుస్తున్న స్పందించడం లేదని ప్రభుత్వం ప్రభుత్వం పై మండిపడ్డారు మధ్యాహ్న భోజన కార్మికులు ఆగస్టు 15 నుండి సమ్మె తప్పదని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ అన్నారు మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెరుగుదల కొరకు గత 23 సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే అని అన్నారు ఈ మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన ఎన్నికలకు ముందు వేతనాలు పెంచుతాం విద్యార్థులకు మంచి భోజనం అందేలాగ మెసు రేట్లు పెంచుతాం అని తెలుపుతూ అరకొరగా పెంచుతూ ఏడాదికి ఒకసారి కూడా డబ్బులు చక్కగా చెల్లించకుండా ఉద్దెర భోజనం నడిపిస్తున్నారని ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజే కాంగ్రెస్ మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరిస్తాం పదివేల రూపాయలు చెల్లిస్తామని తెలిపిన రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు గడుస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యపై పన్నెత్తి పలకడం కూడా లేదని జూలై 30 రోజున పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా ఆగస్టు 14 లోపు మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచి నిత్యవసర వస్తువులు మొత్తం గ్యాస్ తో సహా అంగన్వాడి లాగా సరఫరా చేయాలని లేని పక్షంలో నిరోధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు ప్రభుత్వానికి 45 రోజులు ముందు తెలిపినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి కానీ అధికారుల నుండి గాని ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు మెనూ చార్జీలు పెంచకుండా నూతన ప్రభుత్వాలు రాగానే మెనూ సవరించుకుంటూ రెండు కూరలు మూడు కోడిగుడ్లను ఇవ్వాలి రాగి జావా చేయాలి అని అధికారులు ఇబ్బందుల పాలు చేస్తున్నారని రోజుకు వంద రూపాయలతో పని చేయలేం అంగన్వాడికి ఎలాగైతే నిత్యవసరాలు అయిన మొత్తం కోడిగుడ్ల నుండి మొదలుకొని గ్యాస్ వరకు ఉచితంగా సరఫరా చేసి కనీసం 10000 రూపాయలను ఇస్తే ఇవి చేయగలం అని ప్రభుత్వానికి ఎన్ని మార్లు తెలిపిన దున్నపోతు మీద వర్షం కురిసిన సందంగా చూస్తుందని తప్ప పట్టించుకున్న పాపాన లేదు దీనికి తోడు ప్రభుత్వం గ్యాస్ ఉచితంగా సరపర చేయాలని తెలిపితే ఇచ్చే మధ్యాహ్న భోజన బిల్లులో ఇంకొక 50 పైసలు కలుపుతూ గ్యాస్ సైతం కార్మికులే కొని వంట చేయడానికి జిఓ పాస్ చేశారు ఆగస్టు 15 నుండి ఈ ఏర్పాటుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది మూల్గే నక్కపై తాటి పండు పడ్డసందంగా ఇప్పటికే 6 7 నెలలకు ఒకసారి కార్మికులు నిరసనలు తెలిపి ధర్నాలు చేస్తే తప్ప బిల్లులు చెల్లింపులు జరగడం లేదు కార్మికులు భోజనం ఎలా అందించగలరు గ్యాస్ బారంగూడ మధ్యాహ్న భోజన కార్మికుల పై పడనుంది మెస్ బిల్లులు గాని అలాగే గ్యాస్ కూడా రాబోయే రోజుల్లో 6 7 నెలలకు ఒకసారి బిల్లు చెల్లిస్తే ఎక్కడినుండి తెచ్చి పెట్టడం ఇది మధ్యాహ్న భోజన కార్మికులకు సవాల్ గా మారనుంది 20 రెండు సంవత్సరాలుగా తెలుపుతున్నాం అంగన్వాడికి కి ఎలాగైతే సరఫరా చేస్తుర్రు చేసి కనీసం 10000 రూపాయలు జీతం కోరుతున్నాం ఆగస్టు 14 లోపు సమస్య పరిష్కరించకుంటే ఆగస్టు 15 నుండి పెద్దపెల్లి జిల్లాలో నిరవధిక సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు ఏఐటియుసి తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్.

# పెద్దపల్లిలో బ్యాట్మింటన్ ఇండోర్ స్టేడియం

## బ్యాట్మింటన్ క్రీడాకారులకు శుభవార్త
## స్టేడియం నిర్మాణానికి రూ.2.30 కోట్లు మంజూరు
## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 03 అక్షరం న్యూస్**



పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పెద్దపల్లి లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు ప్రభుత్వం నుండి రూ.2.30 కోట్లు మంజూరు చూపించినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వెల్లడించారు ఆదివారం ఆయన పెద్దపల్లిలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తూ మీడియాకు జీవో కాపీని విడుదల చేశారు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం గతంలో అసంపూర్తిగా నిర్మించబడిన స్ట్రక్చర్ ను బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం గా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి ఇటీవల ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రస్తుతం ఉన్న కూరగాయల మార్కెట్ ఆవరణలోనే రూ.5 కోట్లతో నిర్మింపబడుతోందని చెప్పారు బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం పనులకు సంబంధించి రెండు మూడు రోజుల్లోనే టెండర్లు పిలవడం జరుగుతుందని వివరించారు త్వరలోనే పనులను కూడా చేపడతామని ఎమ్మెల్యే విజయరమణరావు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బ్యాట్మింటన్ క్రీడాకారులు ఎమ్మెల్యే విజయరమణరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు

# విద్యుత్ పనుల పేర్లతో గంటల తరబడి కరెంటు కోత

## – తౌర్య తండా కోళ్లు ఫారంలో 200 కోడి పిల్లలు మృతి

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 3/అక్షరం న్యూస్ :**



–కేసముద్రం మండలంలో ఆదివారం తౌర్య తండ పరిధిలోని సబ్ స్టేషన్ లో చెట్లు కొమ్మలు తొలగించే క్రమంలో విద్యుత్ సరఫరా నిలిపివేయగా కోళ్ల ఫారం నిర్వాకులు మూడవత్ బుజ్జి, హక్య కోళ్ల పెంపకంతో జీవనం కొనసాగిస్తున్నారు.ఇట్టి కోళ్ల ఫామ్ కి విద్యుత్ సరఫరా నిమిత్తం కేటగిరి రెండు కింద మీటర్ సాంక్షన్ చేయబడగా విద్యుత్ శాఖ వాళ్లు చేయవలసిన పని సరిగా చేయకపోవడంతో కోళ్ల ఫారం నిర్వాహకులు కర్రలు నాటుకొని విద్యుత్ సరఫరా తీసుకున్నారు.అయిన ను సరైన విధంగా కరెంటు రాకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో కోళ్ల ఫారంలో పెద్ద సంఖ్యలో కోడి పిల్లలు మృతి చెందాయి. వివరాల ప్రకారం, మూడవత్ బుజ్జి,హక్య నిర్వహిస్తున్న కోళ్లషెడ్లో విద్యుత్ తగ్గిపోవడం వల్ల కూలింగ్ ఫ్యాన్లు, లైటింగ్ సదుపాయాలు పని చేయకపోవడంతో ఒత్తిడికి గురైన సుమారు (200) కోడి పిల్లలు మరణించినట్టు తెలియజేశారు.ఈ ఘటనతో కోళ్ల ఫారం యజమానికి 50.000 రూ నష్టం వాటిల్లింది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని బాధిత యజమాని ఆరోపించారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ అంతరాయానికి కారణాలు తెలుసుకొని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతుకు ప్రభుత్వంచే నష్టపరిహారం అందించాలంటూ కన్నీరు పెట్టుకున్నారు.

# పెద్దపల్లి జిల్లా పవర్ డిప్లొమా ఇంజనీరింగ్ అసోసియేషన్ ఎన్నికలు

## ... అధ్యక్షులుగా టి విజయ్ గోపాల్ సింగ్ ... కార్యదర్శిగా బొంకూరి రవీందర్

## .... బొంకూరి రవీందర్ కి వరుసగా నాలుగో సారి దక్కిన పదవి

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 2 అక్షరం న్యూస్!**



పెద్దపల్లి పవర్ డిప్లొమా ఇంజనీరింగ్ అసోసియేషన్ ఎన్నికలు పెద్దపల్లి జిల్లా శాఖ ఎన్నికలు పెద్దపల్లి పట్టణంలోని ఆర్కే గార్డెన్లో ఆదివారం జరిగాయి. జిల్లా అధ్యక్షులుగా టి విజయ్ గోపాల్ సింగ్, కార్యదర్శిగా బొంకూరి రవీందర్, కోశాధికారిగా శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా పవర్ డిప్లొమా ఇంజనీరింగ్ అసోసియేషన్ కార్యదర్శిగా బొంకూరి రవీందర్ వరుసగా నాలుగుసార్లు ఎన్నిక కావడం గమనార్హం.అలాగే పెద్దపల్లి డివిజన్ అధ్యక్షుడిగా కే సతీష్, కోశాధికారిగా సంపత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే మంథని డివిజన్ అధ్యక్షులుగా మహేందర్ రెడ్డి, కోశాధికారిగా రాజశేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్పీడీసీఎల్ కంపెనీ అడ్వైజర్ మధుసూదన్, పవర్ ఇంజనీరింగ్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ నరేందర్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

# మండల ఆణిముత్యాలకుటీడీపీ నాయకుల సత్కారం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 03:**

నిరుపేదకుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములలో ఒకరు ఐఏఎస్ కు, ఇంకొకరు గ్రూపు–1కు ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న ఇద్దరు అణిముత్యాలను టీడీపీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. రఘు నాదపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రభాకర్ –లక్ష్మి దంపతుల అణిముత్యాలు లాంటి ఇద్దరు కుమారులు ఒకరు ఐఏఎస్ కు మరొకరు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు–1లో 332 ర్యాంకు సాధించి సింగరేణి కోల్ ఇండియా కు ఎంపికైన విషయం విదితమే. కొయ్యడ ప్రణయ్ కుమార్ ప్రస్తుతం నారాయణపేట అడిషనల్ కలెక్టర్ గా కొయ్యడ ఉదయ్ కుమార్ సింగరేణి కోల్ ఇండియా పర్సనల్ మేనేజరుగా పనిచేస్తున్నారు. వీరిరువురిని తెలుగుదేశం పార్టీ నాయకులు వారు ప్రస్తుతం నివాసముంటున్న మండలంలోని నిడిగొండలో ని వారిగృహంలో ఆదివారం శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యకుడు బొక్క రామచంద్రయ్య, ఎడ్ల మల్లేషం, ఎండి.జహంగీర్, ఉమ్మగోని నర్సయ్య, కొంగరి నర్సింగరావు, మాస శివశంకర్. వంశీ. అదూరి శ్రీనివాస్, నకీర్త సత్తయ్య, మల్లేషం, ఉమ్మగోని శ్రీహరి, యాదగిరి, వెం కటరమణ, పిన్నింటి మల్లయ్య, వన్నాల శ్రీనివాస్, అఫ్జల్ , గంగాపురం శ్రీనివాస్, మరాఠి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ టాప్ 100లో హైదరాబాద్ విమానాశ్రయం

ని

భారత విమానయాన రంగం అద్భుతమైన పురోగతి సాధిస్తోంది. పచ్చగా కళకళలాడుతూ, పరిశుభ్రంగా కనిపించడంలో దేశంలోని విమానాశ్రయాలు అంతర్జాతీయ విమానాశ్రయాలతో పోటీ పడుతున్నాయి. ఫలితంగా ఈ ఏడాది ప్రపంచంలోని టాప్ 100 విమానాశ్రయాల జాబితాలో మన దేశంలోని నాలుగు విమానాశ్రయాలకు స్థానం దక్కింది. అంతర్జాతీయ ఎయిర్ ట్రావెల్ రేటింగ్ సంస్థ స్కైట్రాక్స్ ప్రకటించిన ర్యాంకుల ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 56వ స్థానంలో నిలిచింది. పరిశుభ్రత, స్నేహపూర్వకంగా వ్యవహరించే సిబ్బంది, ప్రయాణికుల అనుభూతిపరంగా ఈ ర్యాంకు దక్కించుకుంది. దేశంలోనే అత్యంత రద్దీ గల విమానాశ్రయంగా పేరొందిన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆధునిక టెర్మినల్స్, కళాకృతుల ప్రదర్శన, సమర్థవంతమైన ఇమ్మిగ్రేషన్, మంచి కనెక్టివిటీతో 32వ స్థానంలో నిలిచింది. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం 48, ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం 73 స్థానాల్లో నిలిచాయి. టాప్ 100లో స్థానం సంపాదించడమే కాదు...గత ఏడాదితో పోల్చితే మన విమానాశ్రయాలు ర్యాంకింగ్‌ను కూడా గణనీయంగా పెంచుకున్నాయి.

ఢిల్లీ విమానాశ్రయం గత ఏడాది 36వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 32వ స్థానానికి ఎగబాకింది. అలాగే హైదరాబాద్ విమానాశ్రయం ర్యాంకింగ్ గత ఏడాదితో పోల్చితే 59వ స్థానం నుంచి 56వ స్థానానికి ఎదిగింది. అయితే ప్రపంచ టాప్ 20 విమానాశ్రయాల్లో మాత్రం మన దేశానికి చెందిన ఏ విమానాశ్రయానికి స్థానం దక్కలేదు. ఇదిలా ఉండగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన విమానాశ్రయంగా సింగపూర్‌కి చెందిన చాంగి ఎయిర్‌పోర్ట్ నిలిచింది. విలాసవంతంగా కనిపిస్తూ సౌకర్యం, వినోదంలో కూడా తిరుగులేనిదిగా పేరొందిన ఈ విమానాశ్రయానికి ఈ స్థానం దక్కడం


# శుక్రవారం భారీ లాభాలతో ముగిసిన మార్కెట్లు

దేశీయ స్టాక్‌మార్కెట్లు వారాంతాన్ని(శుక్రవారం) భారీ లాభాలతో ముగించాయి. ఈ ఉదయం గ్యాప్ అప్ ఓపెన్ అయిన మార్కెట్లు మార్నింగ్ సెషన్ అంతా లాభాల బాటలోనే పయనించాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కొంతమేర తగ్గినప్పటికీ మళ్లీ పుంజుకుని భారీ లాభాలతో మార్కెట్లు ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా చాలా దేశాలపై వాణిజ్య సుంకాలకు 90 రోజుల విరామం ప్రకటించిన తరువాత మిశ్రమ ఆసియా ధోరణుల మధ్య భారత ఈక్విటీ మార్కెట్లు భారీ ర్యాలీని చవి చూడటం విశేషం. ఇక, బీఎస్ఈ సెన్సెక్స్1310.11 పాయింట్లు (1.77 శాతం) లాభపడి 75,157.26 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 429.40 పాయింట్లు లేదా 1.92 శాతం పెరిగి 22,828.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 షేర్లలో 47 షేర్లు లాభాల్లో ముగియటం నేటి ట్రేడింగ్ లో విశేషం. టాటా స్టీల్ 4.84 శాతం, జేఎస్డబ్ల్యూ స్టీల్ 4.81 శాతం, కోల్ ఇండియా 4.51 శాతం, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 4.43 శాతం లాభాలతో టాప్ గెయినర్లుగా ఇవాళ నిలిచాయి. ఇక, బీఎస్ఈ మిడ్ క్యాప్ 1.84 శాతం, స్మాల్ క్యాప్ 3.04 శాతం పెరిగాయి.






# ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి పసడి ధరలు..



ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు మరోసారి పుంజుకున్నాయి. ఈ క్రమంలో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఈ రోజు (ఏప్రిల్ 11) బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఈరోజు (ఏప్రిల్ 11న) కూడా పుంజుకున్నాయి. పెరుగుతున్న ప్రపంచ వాణిజ్య యుద్ధ ఉద్రిక్తతల మధ్య కొనుగోళ్లు భారీగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో జూన్ 5న జరిగిన బంగారం ఇండెక్స్ ఈరోజు 10 గ్రాములకు రూ.92,463 వద్ద ప్రారంభమైంది. ఇది మునుపటి ముగింపు రూ.92,033 నుంచి రూ.430 పెరిగింది. చివరికి ఇది 977 లేదా 1.06 శాతం లాభంతో రూ.93,010 వద్ద ట్రేడవుతోంది. ఆ క్రమంలోనే ఇది రూ.93,736 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని చేరుకుంది.

గత ముగింపు కంటే.. అదేవిధంగా మే 5, 2025న వెండి ఫ్యూచర్స్ కూడా ఈరోజు లాభల్లో కొనసాగింది. %వీజశ%లో ఈ ఒప్పందం కిలోకు రూ.92,000 వద్ద మొదలై, ఇది గత ముగింపు రూ.91,595 నుంచి రూ.405 లాభపడింది. ఇది మునుపటి ముగింపు కంటే రూ. 703 లేదా 0.77 శాతం లాభం పొందడం విశేషం. ఈ క్రమంలో ఇది రూ. 92,000 కనిష్ట స్థాయిని, రూ. 92,588 గరిష్ట స్థాయిని తాకింది.అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర..మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో %జూవీజుశ% బంగారం ధర ట్రాయ్ ఔన్సుకు దాదాపు %వి%3,2–7.2 వద్ద ట్రేడవుతోంది. బంగారం ఫ్యూచర్లు ఔన్సుకు 3,200 మార్కును దాటడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఉదయం 10:45 గంటలకు స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు దాదాపు 3,195.83గా ఉంది.

ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలను ఇక్కడ చూద్దాం.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,550కు చేరుకోగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,600గా ఉంది.ఇక ముంబైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.హైదరాబాద్, విజయవాడలో కూడా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.కోల్‌కతాలో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,400 ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,450 వద్ద ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 వద్ద ఉండగా, 22 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు రూ. 87,450 వద్ద ఉంది

వెండి ధరలు,..దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 97,100గా ఉంది.ముంబైలో ఈ విలువైన లోహాన్ని కొనడానికి వినియోగదారులు ఈరోజు కిలోకు రూ. 97,100 చెల్లించాల్సి ఉంటుందికోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 98,000, చెన్నైలో ఈ విలువైన లోహం ధర కిలోకు రూ. 1,08,000 స్థాయిలో ఉంది.హైదరాబాద్, విజయవాడలో కూడా కేజీ వెండి ధర రూ. 1,08,000గా ఉంది.

# హెచ్‌డీఎఫ్‌సీ నుంచి ఐదు కొత్త బిజినెస్ క్రెడిట్ కార్డులు




వ్యాపారులు, స్వయం ఉపాధి పొందేవారి కోసం ప్రత్యేకంగా బిజినెస్ క్రెడిట్ కార్డులు అందుబాటులో ఉంటాయి.వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించే వాటిలాగే వీటిని వ్యాపార ఖర్చుల కోసం వాడుకోవచ్చు. ఇటీవల హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బిజ్‌ఫస్ట్, బిజ్‌గ్రో, బిజ్‌పవర్, బిజ్‌బ్లాక్ పేరిట నాలుగు బిజినెస్ క్రెడిట్ కార్డులను తీసుకొచ్చింది. వాటి వివరాలేంటో చూద్దాం..బిజ్‌ఫస్ట్..బిజ్‌ఫస్ట్ కార్డు పొందేందుకు వార్షిక ఐటీఆర్ విలువ రూ.6 లక్షలకు పైన ఉండాలి. 55 రోజుల వరకు వడ్డీరహిత క్రెడిట్ లభిస్తుంది. ఈఎంఐ చెల్లింపులపై మూడు శాతం క్యాష్ పాయింట్లు ఉంటాయి. యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రానిక్స్, పేజాప్ లావాదేవీలపై రెండు శాతం, ఇతర వ్యయాలపై ఒక శాతం క్యాష్ పాయింట్లు పొందొచ్చు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో రూ.50 వేలు ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. స్విగ్గీ డైనౌట్ ద్వారా చేసే రెస్టారంట్ బిల్లు చెల్లింపులపై 20 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది.బిజ్‌గ్రో..బిజ్‌గ్రో కార్డుపై కూడా 55 రోజుల వడ్డీరహిత క్రెడిట్ గడువు ఉంటుంది. బిజినెస్ అవసరాల కోసం చేసే ప్రతి రూ.150 ఖర్చుపై రెండు క్యాష్ పాయింట్లు లభిస్తాయి. బిల్లులు, పన్ను చెల్లింపులు, వాణిజ్య సంబంధిత ప్రయాణాల కోసం చేసే ఖర్చులపై 10 పాయింట్లు లభిస్తాయి. వార్షిక ఐటీఆర్ విలువ రూ.6 లక్షలకు పైన ఉండాలి. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో రూ.1 లక్ష ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. రూ.400 నుంచి రూ.5,000 ఇంధన బిల్లుపై ఒక శాతం ఫ్యుయల్ సర్‌ఛార్జ్ రద్దు ప్రయోజనం ఉంటుంది. అలా గరిష్ఠంగా ఒక బిల్లింగ్ సైకిల్‌లో రూ.250 వరకు రాయితీ పొందొచ్చు. స్విగ్గీ డైనౌట్ ద్వారా చేసే రెస్టారంట్ బిల్లు చెల్లింపులపై 20 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది.బిజ్‌పవర్..బిజ్‌పవర్ కార్డు కోసం వార్షిక ఐటీఆర్ విలువ రూ.12 లక్షలకు పైగా ఉండాలి. ఈ కార్డుతో వ్యాపార అవసరాల నిమిత్తం చేసే ప్రతి రూ.150 ఖర్చుపై ఐదు రివార్డు పాయింట్లు లభిస్తాయి. బిల్లులు, పన్ను చెల్లింపులు, వ్యాపార ప్రయాణాలకు ఇది వర్తిస్తుంది. దేశీయ విమానాశ్రయాల్లో లాంజ్ యాక్సెస్ ఉచితం. మిగతా కార్డుల్లోలాగే దీని బిల్లింగ్ సైకిల్ కూడా 55 రోజులు. అంటే ఈ వ్యవధిలో బకాయిలు చెల్లించేస్తే ఎలాంటి వడ్డీ ఉండదు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.2,500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో కనీసం రూ.4 లక్షలు ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజు ఉండదు. దేశీయంగా 16 ఎయిర్‌పోర్టు లాంజ్ యాక్సెస్‌లు ఉచితం. ఒక త్రైమాసికంలో రూ.75,000 ఖర్చు చేస్తే మరో రెండు అదనపు యాక్సెస్‌లు లభిస్తాయి. ప్రియారిటీ పాస్‌ను ఉపయోగించి అంతర్జాతీయ విమానాశ్రయాల్లోనూ లాంజ్ యాక్సెస్ పొందొచ్చు.

బిజ్‌బ్లాక్..దీంట్లోనూ ప్రతి రూ.150 వ్యాపార ఖర్చులపై ఐదు రివార్డు పాయింట్లు లభిస్తాయి. ఎయిర్‌పోర్టుల్లో అపరిమిత లాంజ్ యాక్సెస్ ఉంటుంది. ట్యాలీ, ఆఫీస్ 365, ఏడబ్ల్యూఎస్, గూగుల్, క్రెడ్‌ఫ్లో, అజూర్ సహా ఇతరత్రా బిజినెస్ ప్రొడక్టివిటీ టూల్స్‌పై చేసే వ్యయాలకూ రివార్డు పాయింట్లు పొందొచ్చు. ఒక స్టేట్‌మెంట్ సైకిల్‌లో కనీసం రూ.50 వేలు ఖర్చు చేస్తే రివార్డు పాయింట్లను క్లెయిం చేసుకోవచ్చు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.10 వేలు. పన్నులు అదనం. కార్డు పొందిన 90 రోజుల్లోగా రూ.1.5 లక్షలు ఖర్చు చేస్తే తొలి ఏడాది రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. వార్షిక ఐటీఆర్ విలువ రూ.21లక్షలకు పైన ఉండాలి.ఐటీఆర్, జీఎస్‌టీ రిటర్నులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, మర్చంట్ పేమెంట్ రిపోర్టులను ఉపయోగించి ఈ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. 21-65 ఏళ్ల వయసున్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న భారత పౌరులు వీటికి అర్హులు.

# బిజినెస్

## రూ.664 కోట్ల సమీకరణ లక్ష్యంతో 2 ఐపీఓలు ప్రారంభం




పీవీసీ స్టెబిలైజర్ల తయారీ సంస్థ ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఐపీఓ మంగళవారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 29 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు.ధరల శ్రేణిని రూ.162-171గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.235.32 కోట్లు సమీకరించనుంది. మదుపర్లు కనీసం రూ.14,877తో 87 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి. రిటైల్ మదుపర్లకు 35 శాతం, అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు 50 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు 15 శాతం షేర్లను కేటాయించారు. ఈ ఐపీఓలో మొత్తం 1.38 కోట్ల కొత్త షేర్లను జారీ చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి వాటాలు అందుబాటులో లేవు. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్టవుతాయి.ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను 2016లో స్థాపించారు. పీవీసీ స్టెబిలైజర్లు, సీపీవీసీ అడిటివ్‌లు, ల్యూబ్రికెంట్లను తయారు చేస్తుంది. పీవీసీ పైపులు, ప్రొఫైళ్లు, ఫిట్టింగులుబీ ఎలక్ట్రికల్ వైర్లు, కేబుళ్లుబీ ఎస్‌పీసీ ఫ్లోర్ టైళ్లు, రిజిడ్ పీవీసీ ఫోమ్ బోర్డులు, ప్యాకేజింగ్ మెటీరియళ్లలో ఈ కంపెనీ ఉత్పత్తులను వినియోగిస్తారు. మహారాష్ట్రలోని పాల్‌ఘర్‌లో కంపెనీ తయారీ కేంద్రం ఉంది. జులై 2023 నాటికి ఈ సంస్థకు 12 పంపిణీ కేంద్రాలున్నాయి.ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్ ఐపీఓ సైతం ఈరోజే ప్రారంభమైంది. గురువారం వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.135-142గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.429 కోట్లు సమీకరించనుంది. మదుపర్లు కనీసం రూ.14,200తో 100 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపీఓలో మొత్తం రూ.329 కోట్లు విలువ చేసే షేర్లను కొత్తగా జారీ చేస్తున్నారు. మరో రూ.100 కోట్లు విలువ చేసే 70.42 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తున్నారు. ఈ షేర్లు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్టవుతాయి.ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్‌ను 1994లో స్థాపించారు. పవర్ సిస్టమ్స్, విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ సంబంధిత వసతులను కల్పిస్తోంది. ఇప్పటి వరకు ఈ కంపెనీ భారత్ సహా ఆగ్నేయాసియాలో 61,000 డీసీ, ఏసీ ఛార్జర్లను ఏర్పాటు చేసింది. 2023 సెప్టెంబర్ నాటికి 15 ప్రముఖ వాహన తయారీ సంస్థలు దీనికి కస్టమర్లుగా ఉన్నాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వ్యాయామం చేస్తే.. ఇలా తినాలి!



ఆరోగ్యంగా ఉండాలన్నా, దృఢంగా మారాలన్నా... కేవలం కసరత్తులు చేస్తేనే సరిపోదు. వ్యాయామంతో పాటు కచ్చితమైన ఆహార నియమాలూ పాటించాలి. అవేంటంటే..వ్యాయామాలు చేసేవారు ఏదో ఒక తేలికపాటి భోజనంతో సరిపెట్టుకోకూడదు.ఆహారంలో తగినన్ని ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లూ ఉండేలా చూసుకోవాలి. అది కూడా ఒకేరకం పదార్థాల నుంచి కాకుండా వేర్వేరు రకాల ఆహారాల నుంచి అవి అందేట్టు చూసుకోవాలి. ఇందుకోసం అప్పటికప్పుడు ఆలోచించుకోకుండా, వారానికి సరిపడా డైట్‌ప్లాన్‌ని ఒక్కసారే వేసుకుంటే మంచిది. ఈ విషయంలో మీకు గైడ్ చేసేందుకు బోలెడు యాప్‌లు అందుబాటులో ఉన్నాయి.లేదా నిపుణులని సంప్రదిస్తే మరీ మంచిది.వ్యాయామం అయినా, ఆహారమైనా.... ఎంత అవసరమో అంతే తీసుకోవాలి. ఎలాగూ కసరత్తులు చేస్తున్నాం కదా అని అతిగా తినేయడం సరికాదు. సన్నబడాలన్న తపనతో అసలు తినకుండా కూడా వర్కవుట్లు చేయకూడదు.వర్కవుట్స్ చేయడానికి ముందు తినే స్నాక్స్‌లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండేట్టు చేసుకోవాలి. అప్పుడే తగినంత ఉత్సాహంతో వ్యాయామం చేయగలుగుతాం.కార్డియో ట్రైనింగ్‌కు వెళ్లేవారు పొట్టను ఎంత వీలైతే అంత ఖాళీగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఒక కప్పు గ్రీన్ టీ, ఏదైనా పండు తీసుకుంటే సరిపోతుంది. వర్కవుట్స్ తర్వాత తృణధాన్యాలతో చేసిన ఉప్మా, దోసె, కొవ్వు తక్కువగా ఉండే పాలు, పండ్ల రసాలు, పెరుగు వంటివి తింటే... కండరాలకు సాంత్వన లభిస్తుంది. భోజనం తర్వాత వ్యాయామం చేయాలనుకుంటే కచ్చితంగా మూడు నుంచి నాలుగు గంటల విరామం ఇచ్చి తర్వాతే జిమ్‌కి వెళ్లాలి.

## ఆ కాన్పుని... ముందుగా పసిగట్టొచ్చా?

మామూలుకన్నా గర్భిణుల్లో గుండెకొట్టుకునే వేగంలో మార్పు వస్తుందని మనకి తెలుసు! 'ఆ మార్పుల్ని సరిగ్గా అంచనావేసి నెలలు నిండకుండానే జరిగే కాన్పుల్ని అడ్డుకోవచ్చా?కనీసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చా?' అన్న దిశగా పరిశోధిస్తున్నారు శాస్త్రవేత్తలు. గుండె వేగాన్ని(హార్ట్ రేట్ వేరియబుల్స్- హెచ్‌ఆర్‌వీ) కొలిచే వాచ్‌లాంటి పరికరాల వాడకం ఇటీవల పెరుగుతున్న నేపథ్యంలో ఇది సులభం కూడానని చెబుతున్నారు అమెరికాలోని వెస్ట్ వర్జీనియా వర్సిటీ పరిశోధకులు. ప్రపంచంలోని 15 దేశాల్లో వీటిని వాడుతున్న సుమారు 250 మంది గర్భిణుల 'హెచ్‌ఆర్‌వీ'ని వీళ్ళు విశ్లేషించారు. నెలలు పూర్తిగా నిండాక ప్రసవించిన వారిలో- గర్భం ధరించాక గుండెకొట్టుకునే వేగం సాధారణంకన్నా తగ్గి, ఏడో నెల(35వ వారం నుంచి) పెరగడాన్ని చూశారట.అదే- నెలలు నిండక ముందే కాన్పయినవారిలో ఏడునెలలప్పుడు పెరగాల్సిన గుండెవేగం ముందుగానే ఎక్కువకావడం, మళ్ళీ ఉన్నపళంగా తగ్గడం... ఇలా విపరీతమైన హెచ్చుతగ్గుల్ని గమనించారట. కాబట్టి, ఈ అసాధారణ మార్పు ముందస్తు కాన్పుకి సూచికవుతుందన్న నిర్ణయానికి వచ్చారు. దీన్ని గుర్తించగానే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు!



## 'సీరం'...సొగసరి కోసం!



సమాధానం 'సీరం వాడితే సరి' అన్నమాట...
అసలేంటీ సీరం... ఏమా సంగతులు...'అందమైన ప్రేమరాణి లేత బుగ్గపై చిన్న మొటిమ కూడా ముత్యమేలే' అంటూ అమ్మాయి అందాన్ని ఎంతగా పొగిడినా... ముఖంపైన చిన్న మచ్చ కూడా ఉండకూడదనే కోరుకుంటుంది ఏ అమ్మాయైనా. ఏ వయసులోనైనా మేలిమి ఛాయతో మెరిసిపోవాలనుకుంటూ అందాన్ని పెంచుకోవడానికి ఎన్నెన్నో సౌందర్యోత్పత్తులూ వాడేస్తుంది. అందుకోసమే మార్కెట్లోనూ బోలెడన్ని

ముఖమంతా నల్లగా మారిపోయింది ఏం చేయాలి...ఈ మొటిమలు పోవాలంటే అసలేది వాడాలి... చర్మం నిగనిగలాడుతూ కనిపించాలంటే ఏ క్రీమ్ కొనాలి... అమ్మాయిల మనసుల్లో మెదులుతున్న ఇలాంటి ప్రశ్నలన్నింటికీ ఈమధ్య బాగా వినిపిస్తున్న

క్రీములూ, లోషన్లూ వస్తుంటాయి. ఈమధ్య వాటన్నింటినీ పక్కనపెడుతూ రకరకాల సీరమ్స్ వచ్చాయి. అందానికి సంబంధించిన చర్మ సమస్యలేవైనా కానీ సీరమ్ మంచి సొల్యూషన్ అంటూ వైద్యులూ వీటినే సూచిస్తున్నారు.సీరమే

ఎందుకంటే...మందు ఏదైనా నేరుగా చర్మంలోకి చొచ్చుకుపోతేనే కదా అక్కడున్న సమస్య సమసిపోతుంది. సరిగ్గా ఈ సీరమ్స్ విషయంలోనూ అదే జరుగుతుంది. విటమిన్లూ, ఇతర పోషకాల్లాంటివన్నీ కూడా సీరమ్‌లో చిన్న చిన్న అణువుల్లా ఉంటాయి. ఇవి చర్మంలోని లోతైన పొరల్లోకీ సులువుగా చొచ్చుకునిపోయి చర్మానికి అవసరమైన పోషకాల్ని నేరుగా అందిస్తాయి. అందుకే మరి, చాలా తక్కువ సమయంలోనే కావాల్సిన ఫలితం వస్తుందన్నమాట.ఎలా పనిచేస్తాయి...బ్లాక్ హెడ్స్, మొటిమలు, మచ్చలు, రంధ్రాలు, ముడతలు, గీతలు... ఇలా ఒక్కో అమ్మాయికి ఒక్కో ఇబ్బంది. వీటిల్లో ఒక్కో దానికి ఒక్కోరకమైన సీరం దొరుకుతోంది. చర్మం మెరవడానికి సిట్రిక్ యాసిడ్‌తో ఉండే విటమిన్ సీ సీరం, ముడతలూ, గీతలూ పోయి కొత్త మెరుపును సంతరించడానికి రెటినాల్‌తో వచ్చే యాంటీఏజింగ్ సీరం, చర్మం ప్లఫ్ఫీగా నిగారింపుతో ఉండటానికి హైలురోనిక్ సీరం... యాంటీఆక్సిడెంట్లతో చర్మం మీదున్న బ్యాక్టీరియాల్ని తొలగించే విటమిన్ ఇ సీరం... లాంటివెన్నో అందుబాటులో ఉన్నాయి. ఇంకా ఎక్కువమందికి ఉపయోగపడేది నియాసినమైడ్ సీరం.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : ఐఎన్టీయూసీ.

- కోర్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్.
- కార్మికులకు అండగా ఐఎన్టియుసి : కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్...



పెద్దపల్లి / గోదావరిఖని / ఆగస్టు 3 / అక్షరం న్యూస్ –

గోదావరిఖని లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐఎన్టియుసి ) సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ , రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ప్రతి సమస్య పరిష్కారానికి యూనియన్ కృషి చేస్తుందని తెలియజేస్తూ యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్న పలు అంశాల పరిష్కారానికి కోర్ కమిటీలో జనక్ ప్రసాద్ చర్చించారని ఒక ప్రకటనలో తెలిపిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్.ముఖ్యంగా సింగరేణి కార్మికులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్న పెర్క్స్ పై ఆదాయ పన్ను రాయితీ , సొంతింటి పథకం , మారుపేర్ల మార్పు , ఉద్యోగుల ప్రమోషన్ పాలసీలు , మెడికల్ బోర్డు రెండు సంవత్సరాల కాలపరిమితి ఉన్న ప్రతి ఉద్యోగి మెడికల్ ఇన్వాల్యుడేషన్ , అండర్ గ్రౌండ్ అన్ఫిట్ ఉద్యోగులకు సూటబుల్ జాబ్ ఇప్పించుట , నూతన బొగ్గు బావుల ఏర్పాటు మరియు నూతన రిక్రూట్మెంట్ పలు అంశాలపై కోర్ కమిటీ సమావేశంలో జనక్ ప్రసాద్ చర్చించడం జరిగిందని తెలియజేశారు. కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ జనరల్ మజ్దూర్ స్థానికంగా ఉన్న ఉద్యోగులకు ఇప్పించుట కృషి చేయాలని అదేవిధంగా ఏరియాలో పలు సమస్యల గురించి జనక్ ప్రసాద్ కు వివరించడం జరిగిందని తెలియజేశారు. కార్మిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఐఎన్టీయూసీ యూనియన్ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలియజేశారు. ఈ సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు త్యాగరాజన్ , నరసింహారెడ్డి , ధర్మపురి , కాంపల్లి సమ్మయ్య , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం , ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశ్వర్లు , మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు మరియు అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు , ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి... జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 3 / అక్షరం న్యూస్ –

ఆగస్టు 04 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## టు వీలర్ మెకానిక్ లు ప్రతి ఒక్కరు కూడా ఐడెంటి కార్డులు కలిగి ఉండాలి. .ట్రాఫిక్ ఎస్ఐ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 3 /అక్షరం న్యూస్ : టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్ యూనియన్ కార్యాలయంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ పాల్గొన్నారు వారికి భద్రాచలం టూ వీలర్ మెకానిక్లు ఎదుర్కొంటున్న సమస్యలను ట్రాఫిక్ ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే ఎస్సై స్పందిస్తూ భద్రాచలం టు వీలర్ మెకానిక్ లు ప్రతి ఒక్కరు కూడా ఐడెంటి కార్డులు కలిగి ఉండాలని వారి షాపులలో పనిచేసే వారికి కూడా ఐడెంటి కార్డులు ఏర్పాటు చేయాలని పోలీసులు తనిఖీలు చేపట్టినప్పుడు ఆ ఐడి కార్డు చూపించడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంపిస్తామని తెలిపారు అలాగే బండి కాగితాలు లేని బండ్లు ఎవరన్నా అమ్మడానికి తమ వద్దకు వస్తే భద్రాచలం పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై , ట్రాఫిక్ ఎఎస్ ఐ లు మరియు ట్రాఫిక్ సిబ్బంది భద్రాచలం మెకానిక్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజలకు మంచి చెయ్యాలనుకుంటే నాయకుడే కానవసరం లేదు....తజముల్ ఖాన్








వరంగల్ / వరంగల్ టౌన్ / ఆగస్టు 3 / అక్షరం న్యూస్ – ప్రజలకు మంచి చేయల్లన్న తపన ఉంటే.. నాయకుడే కానవసరం లేదు సామాన్య మనిషి అయిన చాలు. అటువంటి వ్యక్తి 36 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తజముల్ ఖాన్ . నిరుపేద కుటుంబంలో పుట్టిన ఏ మంచి పనికయినా ముందుండి పని చేస్తున్నాడు. గత టీ ఆర్ ఎస్ లో ఉన్నా ఏం ఎల్ ఏ 36 డివిజన్ని దత్తత తీసుకుంటా అన్నారు. కానీ అక్కడ ఉండే సమస్యలను కాదు అలా ఉంటే అప్పటి అధికారం లొ ఉన్నా పార్టీ ఒక్క మ్యాన్ హెూల్ కూడా కట్టించలేదు. అయితే కాంగ్రెస్ వచ్చాక పని జరుగుతుంది. వేచి చుసిన ప్రజలు మ్యాన్ హెూల్ తో ఇబ్బందులు. ప్రమాద ఘటనల స్థలంగా మారి ప్రాణలు పోతున్నాయి. అని ఆ విషయం మై కాంగ్రెస్ నాయకుడు తజాముల్ ఖాన్ కు చెప్పిన వెంటనే ఆ శాఖ కు సంబందించిన మున్సిపల్ అధికారులతో 3 నెలలుగా ఫోన్ లో మాటులడ్తున్న పట్టించు కోక పోతే అక్కడి జనం తో వచ్చి కమిషనర్ కి చెప్పుతాం అని చెప్పడం తో అధికారులు వచ్చి ప్రమాదాలు జరిగింది నిజామే తెలుసుకొని వెను వెంటనే మరమ్మతులు. చేపించి ఇనుప గ్రిల్స్ బిగించడం జరుగింది. దానికి సంతోషం వ్యక్తం చేసి అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తజాముల్ ఖన్. అందరం కలిసి ప్రతి సమస్యను పరిస్కారం చేసుకోవాలి. అందరం సంతోషంగా ఉండాలని తజాముల్ ఖాన్ కోరుకుంటూన్నాను అన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా సాగుతున్న జన హిత పాద యాత్ర, ప్రభాత్ పేరి శ్రమదానం





- ప్రభుత్వ పథకాల పై సర్వత్ర ప్రశంసలు.
- మహిళల స్పందన అమోఘం,
- ప్రజల్లో దూసుకెళుతున్న మీనాక్షి నటరాజన్.
- కార్యకర్తల్లో కనబడుతున్న జోష్.

నిజామాబాద్ జిల్లా / అర్మూర్ / ఆగస్టు 3 / అక్షరం న్యూస్ : –

తెలంగాణ ఇంచార్జ్ ఏ. ఐ. సి. సి కార్యదర్శి కుమారి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథ సారధి మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి సీతక్క ఏ. ఐ సి. సి కార్యదర్శి సంపతన్న, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ అజ్మాతుళ్ళ హుస్సేని , కాంగ్రెస్ కార్యకర్తల తో నిజామాబాద్ జిల్లా అర్మూర్ పట్టణంలో ఆదివారం రోజు జన హిత పాద యాత్ర నిర్వహించగా జిల్లా మైనార్టీ విభాగ అధ్యక్షులు మహ్మద్ అయూబ్ ఈ యాత్రకు ముందు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ అజ్మాతుళ్ళ హుస్సేని, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి శ్రమ దానం నిర్వహించి పట్టణ వీదులను శుబ్ర పరిచారు. ఈ సంధర్భంగా మహ్మద్ అయూబ్ మాట్లాడుతూ జనహిత పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యం, ప్రబుత్వ పథకాలైన ఉచిత విధ్యుత్, ఉచిత బస్సు, కల్యాణ లక్ష్మి, సన్న బియ్యం, ఉచిత గ్యాస్, రేషన్ కార్డు, పెన్షన్స్, రైతు రుణమాఫీ, ప్రజల వరకు సక్రమంగా చేరుతున్నాయా లేదా అనే విషయాలను దృవీకరిస్తూ, ప్రజలకు ఎదురవుతున్న ఇతర ఇబ్బందులను స్వయంగా పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నాలు చేయడమే జన హిత పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ప్రజలకు పాలనా కు మధ్య వారధి గా ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలో ప్రయత్నాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఈ పాదయాత్ర కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, ముఖ్యంగా మహిళలు పాదయాత్ర లో పాలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అగ్ర నాయకులు యాత్ర లో భాగస్వాముల్యవడంతో కార్యకర్తల్లో మంచి జోష్ కనబడుతుందని తెలిపారు.





## నాగులమ్మ గుడిలో బోనాల జాతర





భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగస్టు 3/ అక్షరం న్యూస్ ఖ– శ్రావణమాసం నవమి ఆదివారాన్ని పురస్కరించుకొని సాయి నగర్ కాలనీ నందు కొలువై యున్న నాగులమ్మ గుడి యందు నల్లపు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బోనాల జాతర మహెూత్సవాన్ని నిర్వహించారు. బోనం లో దీపం వెలిగించుకొని భాజాభజంత్రీలతో మేళా తాళాలతో అంగరంగ వైభవంగా డేబై మంది మహిళలు హిౖజాలు శివశక్తులు నెత్తిన బోనాలను ఎత్తుకొని తాసిశీల్దార్ కార్యాలయం నుండి పాతచర్ల శివాలయం మీదుగా పురవీధులలో భక్తిశ్రద్ధలతో నాట్యం ఆడుతూ అంగరంగ వైభవంగా బోనాల మహెూత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ వీరబోగాచారి పెద్దాడ ఆశాలత మాణికరావు రాజన్న కొత్తపల్లి రామాంజనేయులు సుందర సురేష్ తెల్ల మేకల శ్రీను ల సహకారంతో భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు పాయం ప్రియ వేల్పుల లక్ష్మి పొగాకు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 'ధర్మస్థల' అమానవీయ ఘటనల నిగ్గు తేల్చాలి

- బలమైన ఉద్యమ నిర్మాణంతోనే మహిళలకు రక్షణ.
- మహిళాచట్టాలను నీరుగారుస్తున్న పాలకులపై తిరగబడాలి.
- సాధికారత, 33శాతం రిజర్వేషన్లు, చట్టాల అమలు లక్ష్యంతో పోరాడుదాం.
- మహిళాసమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి.
- ఉత్సహంగా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ కొత్తగూడెం పట్టణ మూడో మహాసభ.






భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / ఆగస్టు 3 / అక్షరం న్యూస్ – : మూడు దశాబ్దాలుగా కర్ణాటక రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం 'ధర్మస్థల'లో మహిళలు, యువతుపై జరుగుతున్న దారుణ అత్యా, హత్యాకాండ గంటల నిగ్గు తేల్చాలని, ఆ ప్రాంతంలో మృతదేహాలను తీయిస్తూ విచారణ చేపడుతున్న సిట్, పొలిసు యంత్రంగానికి పూర్తి స్వేచ్ఛ కల్పించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య కొత్తగూడెం పట్టణ శాఖ 3వ మహాసభ ఆదివారం 'శేషగిరిభవన్'లో మునిగడప పద్మ, మేదిని లక్ష్మి, పైడిపల్లి లక్ష్మి, దారా లక్ష్మి, పుట్టి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమాఖ్య జెండాను ఎగురవేసిన అనంతరం జరిగిని ప్రతినిధుల మహాసభలో లక్ష్మి కుమారి మాట్లాడుతూ 'ధర్మస్థల'లో వందలాది మంది మహిళలు, యువతులపై అత్యాచారం జరిగిపి హత్యచేసి పూడ్చేశారని, ఈ ఘటనల్లో ఎంతటివారున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బలమైన ఉద్యమాలు నిర్మించడం ద్వారానే మహిళలకు, మహిళా చట్టాలకు, హక్కులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల అరికట్టడంలో పాలకులు విఫలం చెందుతున్నారని, బ్రున హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్ష వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు పాలకులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత సాధన, సమాన హక్కులు, 33 శాతం రిజర్వేషన్ అమలుకోసం మహిళాలోకం ఉద్యమబాట పట్టాలని, మహిళలను నిర్లక్ష్యం చేస్తున్న పాలకులపై తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి, ప్రచార కార్యదర్శి కరీషే రత్నకుమారి, నాయకులు భరిగెల సంపూర్ణ, గోనె మని, సత్తెనపల్లి విజయలక్ష్మి, పొలమూరి ధనలక్ష్మి, పైడిపల్లిపల్లి లక్ష్మి, షాహీన్, కౌసర్, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తిని చాటిచెప్పేవే బోనాల పండుగలు

- స్త్రీలను పూజించడం తెలంగాణ సంస్కృతిలో మహొన్నత సంప్రదాయం.
- ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించిన తెలంగాణ సంస్కృతిక ఉద్యమం.
- కొత్తగూడెం రైతుబజార్ శ్రావణమాస బోనాలజాతరలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన యువ నేత.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్ట్ 3/ అక్షరం న్యూస్ – : మహిళా శక్తిని చాటి చెప్పేవే బోనాల జాతరలు, పండుగలని, అనాదిగా తెలంగాణ రాష్ట్రవ్యాపితంగా పెద్ద ఎత్తున బోనాల పండుగలు జరుపుకొని మహిళలకు ఉన్నత స్థానంలో నిలుపుతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రైతుబజారులో వ్యాపారుల కుటుంబాలు ఆదివారం నిర్వహించిన శ్రావణ మాస బోనాల ఉత్సావాల్లో ఆయన పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ స్త్రీలను పూజించడం తెలంగాణ సంస్కృతిలో మహొన్నతమైన సంప్రదాయమని, అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటితరం కొనసాగించడం అభినందనీయమన్నారు. అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని భావితరాలు అందించడం ప్రతిఒక్కరి బాధ్యత అని, ఇలాంటి ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను పెంచి రాగద్వేషాలను, అంతరాలను దూరం చేస్తాయని తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాము, మదన్ లాల్, వేణు, పద్మ, కుమారి, తులసి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ 2వ స్టేట్ పోలీస్ డ్యూటీ మేట్ లో ఎస్ఐ గంజి స్వప్నకు 3 మెడల్స్

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడో స్థానం
- అభినందన తెలిపిన అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం / ఆగస్టు 03 / అక్షరం న్యూస్ : తెలంగాణ 2వ స్టేట్ మీట్ లో 2025 పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడవ స్థానం లభించింది. ఈ పోటీలలో భద్రాచలం ఎస్సై గంజి స్వప్న 3 మెడల్స్ సాధించారు. (2 సిల్వర్ మెడల్స్, 1 బ్రాస్ మెడల్) క్రైమ్ ఇన్వెస్టిగేషన్ %డ% క్రిమినల్ లా (రిటన్ టెస్ట్), ఫోరెన్సిక్ సైన్స్ (రిటన్ టెస్ట్) , సైంటిఫిక్ అండ్ ఇన్వెస్టిగేషన్ (ఐ.ఓ. ఫోటోగ్రఫీ) లో పోటీలలో మెడల్స్ సాధించారు. అదేవిధంగా జూలై నెలలో వరంగల్ లో జరిగిన జోనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా అధికారులు పలువురు స్వప్నకు అభినందనలు తెలిపారు. స్టేట్ లెవెల్ లో 3 , జోన్ లెవల్ లో 2 మెడల్స్ సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా త్వరలో జరిగే నేషనల్ స్థాయి 69వ యూపీ నేషనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న పాల్గొననున్నారు.

## సమ్మె నోటీస్ ఇచ్చి నెల రోజులు గడుస్తున్న స్పందించని ప్రభుత్వం

- ఆగస్టు 15 నుండి సమ్మె తప్పదు
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 03 అక్షరం న్యూస్: మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల నిరవధిక సమ్మె చేస్తామని నెల ముందు సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఈనెల 15వ తేదీ నుంచి తప్పేతదని మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ అన్నారు. ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెరుగుదల కొరకు గత 23 సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే ఏ ప్రభుత్వం వచ్చిన ఎన్నికలకు ముందు వేతనాలు పెంచుతాం విద్యార్థులకు మంచి భోజనం అందేలగ మెను రేట్లు పెంచుతాం అని తెలుపుతారు తప్ప ఆచరణలో లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజే కాంగ్రెస్ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం పదివేల రూపాయలు చెల్లిస్తామని తెలిపిన రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు గడుస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యపై పన్నెత్తి పలకడం కూడా లేదు. జూన్ 30 రోజున పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా ఆగస్టు 14 లోపు మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం పెంచి నిత్యావసర వస్తువులు మొత్తం గ్యాస్ తో సహా అంగన్వాడి లాగా సరఫరా చేయాలి లేని పక్షంలో నిరొధిక సమ్మెకు దిగుతామని ప్రభుత్వానికి 45 రోజులు ముందు తెలిపినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి కానీ అధికారుల నుండి గాని ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు 6, 7 నెలలకు ఒకసారి బిల్లు చెల్లిస్తే ఎక్కడినుండి తెచ్చి పెట్టడం ఇది మధ్యాహ్న భోజన కార్మికులకు సవాల్ గా మారనుంది 20 రెండు సంవత్సరాలుగా తెలుపుతున్నాం అంగన్వాడికి కి ఎలాగైతే సరఫరా చేస్తున్రు చేసి కనీసం 10000 రూపాయలు జీతం కోరుతున్నాం ఆగస్టు 14 లోపు సమస్య పరిష్కరించకుంటే ఆగస్టు 15 నుండి పెద్దపెల్లి జిల్లాలో నిరవధిక సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షురాలు బోల్లపల్లి .రజిత, ఉపాధ్యక్షురాలు జిల్లెల.వరలక్ష్మి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆర్థిక అంశాలను పూర్తిగా పరిష్కరించాలి

**టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 3 /అక్షరం న్యూస్ : ఉపాధ్యాయుల పదవీ విరమణ అనంతరం వారు పొందవలసిన ఆర్థిక బెనిఫిట్స్ చెల్లిం పులో తీవ్ర జాప్యం జరుగుతున్నదని అట్టి జాప్యం ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్ర ఆర్థిక ఒడిదొడుకులకు కారణమవుతోందని ఇలాంటి జాప్యం సరికాదని టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ఆందోళన వ్యక్తం చేశారు.

దుమ్ముగూడెం మండలం %కాూ% ఏ గౌరవరం ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెం ట్ గా విధులు నిర్వహిస్తున్న టిఎస్ యుటిఎఫ్ పూర్వ కార్యదర్శి ఇర్ప అనసూయ పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రసంగిస్తూ 2024 మార్చి నుండి పదవీ విరమణ పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ అనంతరం చెల్లిం చాల్సిన ఆర్థిక బెనిఫిట్స్ మరియు ఉద్యోగులు పొదుపు చేసుకున్న జీపిఎఫ్,టిఎస్ జి యల్ ఐ డబ్బులు చెల్లించుటలో విల్ల తరబడి జాప్యం జరుగుతున్నదని

ఇప్పటికైనా ఇటువంటి సమస్యలు పూర్తిగా పరిష్కారించాలని బకాయి పడ్డ డిఏ లను వెంటనే ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్రంలో జూలై 2023 నుండి అమలు చేయవలసిన రెండవ పిఆర్సీ ని తక్షణమే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీల మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఇటీవల గౌరవ హైకోర్టు వెలువరించిన తీర్పు మేరకు 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ అమలు పరుస్తూ వారి ప్రాన్ ఖాతాల్లోని పొదుపు మొత్తాన్ని జిపిఎఫ్ కు సర్దుబాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గిరిజన సంక్షేమ శాఖలో పండిత్,పి ఇ టి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, కన్సల్డైడ్ ఆశ్రమ పాఠశాలలో పోస్టులను మంజూరు చేయాలని, గురుకులాల్లో అశాస్త్రీయంగా ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులను తీవ్ర మానసిక వత్తిడికి గురిచేస్తున్న గురుకులాల పని వేళలను శాస్త్రీయంగామార్చాలని కేర్ టేకర్లు హాస్టల్ వార్డెన్లను నియమించాలని చిన్న చిన్న పొరబాట్లకు గురుకుల ఉపాధ్యాయులకు తీవ్రదండనలకు గురిచేయడం సరికాదని అన్నారు. కెజిబివి,యుఆర్ఎస్ ఉపాధ్యాయినులకు మినిమమ్ టైం స్కేల్ వర్తింప జేస్తూ వారిని రెగ్యులరైజ్ చేయాలని, సమ్మెకాలపు వేతనాలను తక్షణమే చెల్లిం చాలని అదనపు బారంగా ఉన్న మెడల్ స్కూల్ హాస్టల్ బాధ్యతల నుండి కెజిబివి ఎస్వో లను తప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శ్రీమతి అనసూయ సామాజిక స్పృహ గల కార్యకర్త, అనేక సంఘ ఉద్యమ కార్యక్రమాలల్లో పాల్గొన్నారని, అవినీతి, పై మరియు హాస్టల్ వ్యవస్థ లో ఉన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని గుర్తుచేశారు.. రిటైర్మెంట్ తర్వాత ఆదివాసీ జాతి కోసం సమస్యల పరిష్కార పోరాటాల్లో పాల్గొనాలని చూపించారు..కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బి మురళీమోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి బి . రాజు జిల్లా కార్యదర్శి ఎస్ .విజయ్ కుమార్ భద్రాచలం, దుమ్ముగూడెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కొమరం.శ్రీనివాస్, పూర్వ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు %కా%.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు అనిల్, భద్రాచలం , యం ఇ ఓ, టి. రమ, అగ్రికల్చర్ ఏ డి బి.తాతారావు, ఉపాధ్యాయులు,బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఓటీటీలో దుమ్మురేపుతున్న ప్రతి మధ్యతరగతి తండ్రి కథ

కొన్ని సినిమాలు చూస్తే మన జీవితంలో జరిగిన కథలలా అనిపిస్తాయి. అలాంటి కథలు థియేటర్ నుంచి బయటికి వచ్చినా కూడా మన వెంట వస్తూనే ఉంటాయి. వాటిని మర్చిపోవడం అంతా ఈజీ కాదు. ఈ మధ్యకాలంలో అంతలా ప్రేక్షకుల్ని వెంటాడిన కథలు చాలా తక్కువ అని చెప్పొచ్చు. అలాంటి కథల్లో ఒక కథ 3 %దీఎఖ%.సిద్ధార్ధ్ (%వాఅఎఎష్టుతీష్ట్ర%), శరత్ కుమార్, దేవయాని, మీథా రఘునాథ్, చైత్ర జై ఆచార్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 3 B H K శ్రీ గణేష్ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూలై 4న రిలీజ్ అయి మంచి పాజిటివ్ టాక్ ను అందుకుంది.

ఒక మధ్యతరగతి తండ్రి ఏకైక కల.. సొంత ఇల్లు కొనడం. దానికోసం ఆ తండ్రి ఎన్ని అవమానాలు భరించాడు..? తండ్రి బాధను తట్టుకోలేని కొడుకు ఎలా తండ్రి కోరికను నెరవేర్చాడు ..? అనేది సినిమా కథగా చూపించారు. అయితే కొన్ని సినిమాలు థియేటర్లో కన్నా ఓటీతీలో మరింత గుర్తింపును సంపాదించుకుంటాయి. తాజాగా 3%దీఎఖ% సినిమా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కు వచ్చేసింది. థియేటర్లో అంతగా ప్రేక్షకులను మెప్పించలేకపోయిన ఈ సినిమాలో ఓటీటీలో మాత్రం దుమ్ము రేపుతుంది. సోషల్ మీడియా మొత్తం ప్రస్తుతం ఈ సినిమా గురించే మాట్లాడుకుంటున్నారు అంటే అతిశయోక్తి కాదు.



ఇక 3B H K కథ విషయానికొస్తే.. వాసుదేవన్ (శరత్‌కుమార్) ఒక లోయర్-మిడిల్ క్లాస్ ఫ్యాక్టరీ క్లర్క్, అతని భార్య శాంతి (దేవయాని), కొడుకు ప్రభు (సిద్ధార్థ్), కూతురు ఆర్తి (మీథా రఘునాథ్)తో కలిసి అద్దె ఇళ్లలో తిరుగుతూ జీవిస్తుంటాడు. వాసుదేవన్ జీవితంలో ఒకే ఒక కల - సొంతంగా 3%దీఎఖ% ఇల్లు కొనాలి. కానీ, ఆర్థిక ఇబ్బందులు, అనుకోని ఖర్చులు - ప్రభు చదువు, ఆర్తి పెళ్లి, వైద్య అత్యవసర పరిస్థితులు - వారి ఆశలను పదేపదే దెబ్బతీస్తాయి. ప్రభు తన తండ్రి కలను నెరవేర్చేందుకు చదువులో, తర్వాత ఉద్యోగంలో ప్రయత్నిస్తాడు, కానీ అతని అంతంత మాత్రం చదువు తనని ఐటీ రంగంలోకి నెట్టివేస్తాయి. ఆర్తి, కుటుంబం కోసం తన చదువును త్యాగం చేసి పెళ్లి చేసుకుంటుంది. ఇక ఒకపక్క జీవితాన్ని నెట్టుకొస్తూనే ప్రభు.. తన ప్రేమ ప్రయాణాన్ని ఎలా నిలబెట్టుకున్నాడు.. ? చివరికి తన తండ్రి కోరికను నెరవేర్చగలిగాడా.. ? అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. ప్రస్తుతం 3 %దీఎఖ% ఓటీటీలో విజయవంతంగా ముందుకు దూసుకువెళ్తుంది. మరి ముందు ముందు ఈ సినిమా ఎన్ని రికార్డులు సాధిస్తుందో చూడాలి.

## తగ్గేదే లే అంటున్న ఛాంబర్... బంద్ పక్కా..



సోమవారం నుండి తెలుగు సినిమాల షూటింగ్స్ బంద్ అనేది ఖాయమైపోయింది. ముప్పై శాతం వేతనాలు పెంచితే కానీ షూటింగ్స్ లో సినిమా కార్మికులు పాల్గొనరని ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆదివారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో నిర్ణయం తీసుకోగా... తాజాగా ఈ నిర్ణయాన్ని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తప్పు పట్టింది. ఛాంబర్ కార్యదర్శి కె.ఎల్. దామోదర్ ప్రసాద్ పేరుతో ఓ లేఖను మీడియాకు విడుదల చేసింది. అందులో నిర్మాతలను ఉద్దేశించి రాస్తూ, 'ఫెడరేషన్ పక్షపాతంగా 30 శాతం వేతనాల పెంపుకు డిమాండ్ చేస్తోంది. ప్రస్తుత చట్టాల ప్రకారం నైపుణ్యం ఉన్నవారికి, లేని వర్కర్లకు మనం ఇప్పటికే కనీస వేతనాల కంటే ఎంతో ఎక్కువ చెల్లిస్తున్నాం. ఫెడరేషన్ తీసుకున్న నిర్ణయంతో నిర్మాతలకు భారీ నష్టం జరుగుతుంది. సమస్య పరిష్కారం కోసం ఛాంబర్ సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతోంది. ఈ సందర్భంగా నిర్మాతలు స్వతంత్ర చర్యలు లేదా సంఘాలతో ప్రత్యేక ఒప్పందాలు చేసుకోకూడదు. ఛాంబర్ జారీ చేసే మార్గదర్శకాలను ఖచ్చితంగా అనుసరించాలి. శాశ్వత పరిష్కారం కోసం, మెరుగైన భవిష్యత్తు కోసం మనమంతా ఐక్యతతో ఉండాలి' అని అందులో పేర్కొంది.

## 'ఓజీ' లో పవన్ వారసుడు.. ఇదిగో ప్రూఫ్



టాలీవుడ్ లో స్టార్ హీరోల వారసుల ఎంట్రీ కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నట వారసుడు అకీరా నందన్ టాలీవుడ్ ఎంట్రీ కోసం మెగా ఫాన్స్ వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. పవన్, రేణు దేశాయ్ ల పెద్ద కుమారుడు అకీరా ఎప్పుడెప్పుడు టాలీవుడ్ ఎంట్రీ ఇస్తాడా.. ? అని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే అకీరా మాత్రం ఇప్పుడప్పుడే టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చేలా కనిపించడం లేదని టాక్ నడుస్తుంది. టాలీవుడ్ సినిమా ట్రైలర్‌లు

ఇంకో పక్క అకీరా టాలీవుడ్ ఎంట్రీ కచ్చితంగా ఈ ఏడాదిలోనే ఉంటుంది అని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇందులో ఏది నిజమో ఏది అబద్దమో మాత్రం ఇప్పటివరకు ఒక క్లారిటీ అనేది రాలేదు. అకీరా ప్రస్తుతం మ్యూజిక్ మీద ఇంట్రెస్ట్ చూపిస్తున్నాడని తనకు హీరోగా నటించాలి అని ఉంటే కచ్చితంగా ఇండస్ట్రీలోకి తీసుకొస్తానని అకీరా తల్లి రేణు దేశాయ్ చెప్పకనే చెప్పుకొచ్చింది. ఇక ఈ మధ్యకాలంలోఅకీరా తండ్రి పక్కనే ఎక్కువ కనిపిస్తున్నాడు

ఆరడుగుల ఎత్తు.. హీరోకు తగ్గ గ్లామర్ తో అకీరా టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నాడు. కానీ, పవన్ కూడా అకీరా టాలీవుడ్ ఎంట్రీపై అంత సీరియస్ నెస్ చూపించడం లేదని తెలుస్తోంది. ఇక ఇవన్నీ పక్కన పెడితే గత కొన్ని రోజులుగా అకీరా.. పవన్ నటిస్తున్న ఓజీ సినిమాలో ఒక చిన్న పాత్రలో కనిపించబోతున్నాడని రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే అకీరా ఎంట్రీపై మేకర్స్ ఎవరు అధికారికంగా స్పందించలేదు. కానీ, నిన్న రిలీజ్ అయిన ఫైర్ స్ట్రామ్ సాంగ్ లో అకీరా కనిపించడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఫైర్ స్ట్రామ్ సాంగ్ లో కొన్ని పోస్టర్స్ లోఅకీరా కటౌట్ కనిపించినట్లు తెలుస్తుంది. చాలామంది ఆ పోస్టర్స్ లో ఉన్నది అకీరా అని చెప్పుకొస్తున్నారు. ఒడ్డు, పొడుగు మొత్తం అకీరా కటౌట్ కి చక్కగా సరిపోవడంతో పవన్ వారసుడు ఎంట్రీ ఇవ్వనున్నాడని బలంగా చెప్పుకొస్తున్నారు. ఇంకొంతమంది మాత్రం అది అకీరా కాదని జపనీస్ నటుడు అని చెప్పుకొస్తున్నారు. అయితే తమన్ కూడా ఈ పోస్టర్ ను షేర్ చేయడంతో కచ్చితంగా ఇది అకీరానే అయి ఉంటాడని, అందుకే తమ షేర్ చేశాడని కూడా కామెంట్స్ పెడుతున్నారు. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది తెలియాల్సి ఉంది. ఇదే కనుక నిజమైతే అకీరా టాలీవుడ్ ఎంట్రీ కి గట్టి పునాది పడినట్లే అని పవన్ ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. మరి ఓజీలో అకీరా నందన్ ఉన్నాడా లేదా అనేది తెలియాలంటే ఇంకొక నెల ఆగాల్సిందే. టాలీవుడ్ సినిమా ట్రైలర్‌లు.



## మంచు విష్ణుకి.. ఏమైంది!

**కన్నప్ప తర్వాత.. ఇలా అయ్యాడేంటి**



ఇటీవల కన్నప్ప సినిమాతో అలరించిన మంచు విష్ణు ఇప్పుడు నటనకు కాస్త విశ్రాంతి ఇచ్చి ఫ్యామిలీ టైమ్ ఎంజాయ్ చేస్తున్నాడు. అంతేగాక విద్యా నికేతన్, మోహన్ బాబు యూనివర్సటీ సంబంధిత పనుల్లో బిజీగా గడుపుతున్నాడు. కన్నప్ప సినిమా విడుదలై విజయం అనంతరం మీడియాకు సైతం దూరంగా ఉంటూ వస్తోన్న ఆయన తాజాగా తిరుపతిలో మోహన్ బాబు యూనివర్సిటీ రెండవ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొని సందడి చేశాడు.

ఈ సందర్భంగా డ్రమ్స్ కళాకారుడు శివమణి, మీడియా ఫీల్డ్‌కు చెందిన విజయ్ దర్డాలకు ప్రకటించిన డాక్టరేట్‌ను పెద్దల సమక్షంలో అందజేశారు. ఈ క్రమంలో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేయగా వాటిని చూసిన వారంతా ఆయన లుక్‌పై భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. సినిమాలో, మూవీ ప్రమోషన్లలో ఎంతో చలాకీగా, యాక్టివ్‌గా సరదగా అనిపించిన విష్ణుకు ఇప్పుడు ఏమైంది, ఇలా అయిపోయాడేంటి, ఇంతలా చిక్కి పోయాడు ఏమైనా జ్వరంతో ఇబ్బంది పడుతున్నాడా అంటూ ఆయన అభిమానులు, చాలామంది నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.కన్నప్ప తర్వాత మీడియా ఎదుటకు అంతగా రాని విష్ణు సడన్‌గా చిక్కి పోయిన లుక్‌లో కనిపించడంతో చూసిన వారంతా షాక్ వుతున్నారు. ఇప్పటికీ ఆ సినిమా హెయిర్ స్టైల్‌నే కంటిన్యూ చేస్తున్న విష్ణు తన తదుపరి ప్రాజెక్టుల గురించి ఇంకా తెలియాల్సి ఉంది. ఇదిలాఉంటే.. కన్నప్ప సినిమా థియేటర్లకు వచ్చి నెల రోజులు దాటినా ఇంకా ఓటీటీ రిలీజ్ డేట్ మాత్రం బయటకు రాలేదు.




## తెలుగులోనూ వస్తోన్న.. రీసెంట్ కన్నడ బ్లాక్ బస్టర్

కన్నడలో గత వారం విడుదలై బాక్సాఫీసును షేక్ చేస్తోన్న చిత్రం సు ఫ్రమ్ సో ఓ విలేజ్ కామెడీ, హర్రర్ డ్రామాగా రూపొందిన ఈ మూవీ కర్ణాటకలో సంచలనం సృష్టిస్తోంది. ఇపుడీ సినిమాను తెలుగులోకి అనువాదం చేసి తీసుకు వస్తున్నారు. ప్రముఖ టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థ ఆగస్టు 8న తెలుగులో గ్రాండ్ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఓ పోస్టర్ రిలీజ్ చేసిన అధికారికంగా ప్రకటించింది.టాలీవుడ్ సినిమా థియేటర్ టిక్కెట్లు మల్లూర్ అనే గ్రామంలోని ప్రజలంతా కలివిడిగా ఉంటూ సంతోషంగా ఉంటారు. అయితే ఓ రోజు అశోక్ అనే వ్యక్తిని సులోచన అనే దయ్యం ఆవహిస్తుంది. ఈ క్రమంలో ఆ గ్రామ ప్రజలు ఏం చేశారు, దయ్యం చుట్టూ వచ్చే పాత్రలు, అక్కడి ప్రజలు చేసే పనులు, కొన్ని ఎమోషనల్ సీన్లు, పూర్తిగా కడుపుబ్బా నవ్వించే సన్నివేశాలతో ఎక్కడా బోర్ అనేదే రాకుండా సినిమాను తెరకెక్కించారు.

ప్రముఖ నటుడు రాజ్ బీ శెట్టి ఈ చిత్రాన్ని నిర్మించగా షనీల్ గౌతమ్ జేపీ తుమినాద్ , సంధ్యా అరకేరె ప్రకాష్ కె. తుమినాడు, దీపక్ రాయ్ పాంజె, మైమ్ రాందాస్ లాంటి నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. జేపీ తుమినాద్ రచన చేసి దర్శకత్వం వహించాడు. సుమేధ్ కె సంగీతం అందించాడు.

## అధిక నిద్రతో ఆరోగ్యానికి చేటు!



న్యూఢిల్లీ, ఆగస్టు 3: రాత్రి సమయంలో తక్కువ నిద్ర అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందన్నది మనకు తెలిసిందే! అయితే.. అంతకు మించిన ఆరోగ్య సమస్యలు రాత్రిపూట 9 గంటలకు మించిన అధిక నిద్రతో ఉంటాయని తాజా అధ్యయనం ఒకటి హెచ్చరించింది. అధిక నిద్ర వల్ల గుండె సమస్యలు, డిప్రెషన్, అధిక బరువు, టైప్-2 డయాబెటిస్, రోగ నిరోధక శక్తి దెబ్బతినటం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తి, మరణించే ముప్పును అధికం చేస్తాయని పరిశోధకులు తేల్చారు. 'నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' జర్నల్ కథనం ప్రకారం, పరిశోధకులు 79 సుదీర్ఘమైన అధ్యయనాల్ని విశ్లేషించారు.

రాత్రిపూట ఏడు గంటల కన్నా తక్కువ సమయం నిద్ర పోయేవాళ్లకు 14 శాతం మరణించే ముప్పు ఉందని తేలగా, 9 గంటలకు మించి నిద్రపోయేవాళ్లలో మరణించే ముప్పు 34 శాతం ఉంటుందని అధ్యయనం పేర్కొన్నది. ప్రతి రోజూ అధిక నిద్ర (9 గంటలకు మించి) కలిగిన వాళ్లలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నది గత అధ్యయనాల్లోనూ బయటపడిందని పరిశోధకులు తెలిపారు. గత అధ్యయనాల 'డాటా'ను విశ్లేషించగా, అన్ని వయస్సుల వారిలో ఒకే విధమైన నిద్ర తీరు ఉండదని, టీనేజర్లకు 8 నుంచి 10 గంటల నిద్ర అవసరమవుతుందని, అదే పెద్దవాళ్లకు 7 నుంచి 9 గంటల నిద్ర సరిపోతుందన్న సంగతి గుర్తించారు.

## అయ్యగారి 'లెనిన్' ఆగిందా




అక్కినేని అఖిల్ ఎన్నో ఏళ్లుగా ఒక మంచి హిట్ కోసం ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే. ఏజెంట్ సినిమాతో పరాజయాన్ని అందుకున్న అఖిల్ ఈసారి ఎలాగైనా మంచి హిట్ కొట్టాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నాడు. అందులో భాగంగానే అఖిల్ నటిస్తున్న చిత్రం లెనిన్. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అక్కినేని నాగార్జున నిర్మిస్తున్నాడు. మొదటి ఈ సినిమాలో అఖిల్ సరసన శ్రీలీల నటించనుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అంతేకాకుండా ఫస్ట్ గ్లింప్ కూడా రిలీజ్ చేశారు. అయితే మధ్యలో శ్రీలీల ఈ సినిమా నుంచి తప్పుకుందని, ఆమె స్థానంలో భాగ్యశ్రీ బోర్సే నటిస్తుందని వార్తలు వచ్చాయి.
లెనిన్ పై అఖిల్ ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. పరువు హత్యల నేపథ్యంలో నడిచే కథతో పాటు ఆలయాలమధ్య జరిగే వివాదాలను కూడా ఈ సినిమాలో చూపించనున్నారట. ఇక ఈ ఏడాదిలోనే పెళ్లితో ఒక ఇంటి వాడైన అఖిల్ లక్ మారబోతుందని వార్తలు వచ్చాయి. పెళ్లి తరువాత హనీమూన్ కూడా వెళ్లకుండా అయ్యగారు లెనిన్ షూటింగ్ లో పాల్గొంటున్నాడని టాక్ నడిచింది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం లెనిన్ షూటింగ్ ఆగిందని సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి.
గత కొన్నిరోజులుగా లెనిన్ షూటింగ్ అప్డేట్ ఎక్కడా వినిపించడం లేదు. కొన్ని కారణాల వలన లెనిన్ షూటింగ్ కొన్నిరోజులు వాయిదా పడిందని రూమర్స్ వినిపిస్తున్నాయి. అందుకు హీరోయిన్ కారణమని కొందరు అంటుండగా.. బడ్జెట్ కారణమని ఇంకొందరు చెప్పుకొస్తున్నారు. ఇప్పటివరకు లెనిన్ రిలీజ్ డేట్ గురించి కానీ, షూటింగ్ అప్డేట్ గురించి కానీ ఒక్కరు కూడా అధికారికంగా ప్రకటించింది లేదు. అఖిల్ పెళ్లి తరువాత లెనిన్ సెట్స్ మీదకు వెళ్లినట్లు దాఖలాలు కూడా లేవు. అందుకే అక్కినేని అభిమానులకు అసలు లెనిన్ షూటింగ్ జరుపుకుంటుందా ..? అనే కొత్త అనుమానం మొదలైంది. మరి ఈ అనుమానంలో నిజమెంత అనేది తెలియాలంటే అయ్యగారు కానీ, మేకర్స్ కానీ ఏదైనా అప్డేట్ ఇచ్చేవరకు ఆగాల్సిందే.

## ఓ యువతా నీ గమ్యం ఎటువైపు?

మాదక ద్రవ్యాల కోరల్లో చిక్కుకొని, పెడదోవ పడుతున్న యువతను సరైన మార్గంలోకి తెచ్చేందుకు హీరో కృష్ణసాయి చేస్తున్న చిరు ప్రయత్నమే 'డేంజర్'. పి.ఎస్.నారాయణ దర్శకుడు. కృష్ణసాయి, పూజిత, మేక రామకృష్ణ, రమేష్ గుత్తుల, నితిష్, వెంకటేశ్వరరావు ప్రధాన పాత్రధారులు. ఈ సినిమా షూటింగ్ త్వరలో మొదలు కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా సంకల్పానికి అద్దం పడుతూ రూపొందించిన 'ఓ యువతా నీ గమ్యం ఎటువైపు?' అంటూ సాగే గీతాన్ని మేకర్స్ ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో కృష్ణసాయి మాట్లాడుతూ 'సినిమా మాధ్యమం వల్ల ప్రజలు ప్రభావితం అవుతారు. ప్రతి సినిమాకూ ముందు 'ధూమపానం ఆరోగ్యానికి హానికరం' అని హెచ్చరికలు చేయడం వల్ల పుగాకు వినియోగం చాలావరకూ తగ్గింది. అందుకే డ్రగ్స్‌పై అవగాహన పెంచేందుకు ఈ గీతాన్ని రూపొందించాం. అందరికీ నచ్చిన ఈ గీతం, మేం తీయనున్న 'డేంజర్' సినిమాలో భాగం కానుంది.' అని తెలిపారు.

## మొదలైన సంతోషం సంబురాలు



సంతోషం సౌత్ ఇండియన్ ఫిల్మ్ అవార్డ్స్, సంతోషం ఓటీటీ అవార్డ్స్ 2025 కర్టెన్ రైజర్ ఈవెంట్ శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. సీనియర్ నటుడు మురళీమోహన్, నిర్మాత కేఎస్ రామారావు, కాజా సూర్యనారాయణ, నిర్మాత ఏడిద రాజా ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొని 'సంతోషం' పాత్రికాధినేత సురేశ్ కొండేటికి శుభాకాంక్షలు అందించారు. ప్రతి ఏటా ఘనంగా జరిగే సంతోషం అవార్డుల వేడుక ఈ ఏడాది కూడా జనం మెచ్చేలా జరగాలని వారంతా ఆకాక్షించారు.
24ఏండ్లుగా అవార్డుల వేడుకను నిర్వహిస్తున్న ఏకైక మేగజైన్ 'సంతోషం'అని, సురేష్ కొండేటి ఎంతో కష్టానష్టాలకోర్చి ఈ పత్రికను ముందుకు తీసుకెళ్లడమే కాక, అవార్డు వేడుకలను కూడా అద్భుతంగా నిర్వహిస్తున్నారని మురళీమోహన్ కొనియాడారు. సురేశ్ కొండేటి మాట్లాడుతూ '35ఏండ్లుగా జర్నలిస్ట్‌గా ఉన్నాను. విలువలతో పత్రిక పెట్టి, పలువురు హర్షించేలా ముందుకెళ్తున్నాను. ఇక ముందు కూడా ఈ విలువలను వదులుకోను. పరిశ్రమ మెచ్చేలా వేడుక నిర్వహిస్తాం' అని సురేశ్ కొండేటి అన్నారు.

# ఉత్కంఠగా చివరి టెస్ట్..

### వెలుతురు లేమి కారణంగా ఆటకు బ్రేక్

ఓవల్ మైదానం వేదికగా జరుగుతున్న చివరి టెస్ట్ మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది . టీ బ్రేక్ వరకు ఇంగ్లండ్ ఆధిపత్యం కొనసాగింది. అయితే సెంచరీ హీరోలు హ్యారీ బ్రూక్ (111), జో రూట్ (105) అవుటైన తర్వాత టీమిండియా మళ్లీ గేమ్‌లోకి వచ్చింది. టీ బ్రేక్ తర్వాత ప్రసిద్ధ్ కృష్ణ వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీసి టీమిండియాను రేస్‌లోకి తీసుకొచ్చాడు. ప్రసిద్ధ్, సిరాజ్ అద్భుతమైన బంతులతో ఉత్కంఠ కలిగిస్తున్నారు. ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు అవసరమైన దశలో వెలుతురు లేమి కారణంగా అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేశారు.
ఇంగ్లండ్ ఎదుట టీమిండియా 374 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఆ భారీ లక్ష్యానికి ఇంగ్లండ్ సునాయాసంగా ఛేదించింది. చివరి రోజు ఆరంభంలో రెండు వికెట్లు పడగొట్టి



సంతోషంలో మునిగిన టీమిండియాకు బ్రూక్, రూట్ షాకిచ్చారు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 195 పరుగులు జోడించారు. టీమిండియా బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొంటూ ఇంగ్లండ్ బ్యాటర్లు బ్రూక్, రూట్ వేగంగా పరుగులు చేశారు. ముఖ్యంగా హ్యారీ బ్రూక్ వన్డే తరహాలో బ్యాటింగ్ చేశాడు. 98 బంతుల్లోనే 111 పరుగులు చేశాడు. అందులో 14 ఫోర్లు, 2 సిక్స్‌లు ఉన్నాయి.
జో రూట్ అవుట్ అయిన తర్వాత టీమిండియా మళ్లీ గేమ్‌లోకి వచ్చింది. సిరాజ్, ప్రసిద్ధ్ వేస్తున్న బంతులు ప్యాడ్లను తాకుతూ బ్యాటర్లను ఇబ్బందిపెడుతున్నాయి. ప్రస్తుతం ఇంగ్లండ్ 76.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 339 పరుగులు చేసింది. ఇంగ్లండ్ విజయానికి ఇంకా 35 పరుగులు అవసరం. ఈ దశలో వెలుతురు లేమి కారణంగా అంపైర్లు మ్యాచ్‌ను నిలిపేశారు.

## గిల్ మాస్టర్‌ప్లాన్..

### చివరి ఓవర్లో క్రాలీని సిరాజ్ ఎలా బౌల్డ్ చేశాడో చూడండి..

ఇంగ్లండ్‌తో ప్రస్తుతం ఓవల్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో టీమిండియా మెరుగైన స్థితిలో ఉంది (%×అఒ జం జుఅస్త్ర%). ఇంగ్లండ్ ఎదుట 374 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. నాలుగో రోజే బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ చివరి వరకు బాగానే ఆడింది. ఓపెనర్లు జాక్ క్రాలీ, బెన్ డకెట్ తొలి వికెట్‌కు 50 పరుగులు జోడించారు. ఇక, నాలుగో రోజును ఇంగ్లండ్ వికెట్లేమీ కోల్పకుండానే ముగిస్తుంది అనుకుంటున్న దశలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మంచి ట్రిక్ ప్లే చేశాడు.నాలుగో రోజు చివరి ఓవర్‌ను సిరాజ్ (%వీశీఞ్జుఎఎవఒ రాఱతీఞుయ%) చేత వేయించాడు. సిరాజ్ బౌలింగ్ వేస్తున్న సమయంలో స్క్వేర్ లెగ్‌లో ఉన్న యశస్వి జైస్వాల్‌ను గిల్ బౌండరీ లైన్ దగ్గరకు పంపించాడు. ఫీల్డర్‌ను అలా వెనక్కి పంపడం బ్యాటింగ్ చేస్తున్న క్రాలీ (%ఞుని జతీఞుఎశ్రీవఎ%) చూశాడు. దీంతో సిరాజ్ తర్వాతి బంతికి బౌన్సర్ వేయబోతున్నాడని అనుకున్నాడు. అయితే క్రాలీ ఊహకు అందని విధంగా సిరాజ్ యార్కర్ వేశాడు. బౌన్సర్ వస్తుందనుకుంటే యార్కర్ రావడంతో క్రాలీ షాకయ్యాడు. క్రాలీ తేరుకునే లోపే ఆ బంతి వికెట్లను పడగొట్టింది.



# ఇది క్రీడా పోటీనా..భారత్-పాక్ మ్యాచ్‌పై ప్రియాంక చతుర్వేది ఆగ్రహం

ఆసియా కప్ 2025షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈలో ఈ టోర్నమెంట్ జరగబోతోంది. భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంకాంగ్ టీమ్‌లు ఈసారి పోటీ పడనున్నాయి. అయితే, అందరి దృష్టిని ఆకర్షిస్తోన్నది ఏదంటే.. సెప్టెంబర్ 14న జరిగే భారత్-పాకిస్తాన్ మ్యాచ్. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (%ూజజ%) ఈ మ్యాచ్‌ని హైలైట్‌గా చెబుతోంది. సూపర్ ఫోర్ రౌండ్, ఫైనల్‌లో కూడా ఈ రెండు టీమ్‌లు మళ్లీ తలపడే అవకాశం ఉందట.

### మరో వివాదం..

ఏసీసీ అధ్యక్షుడు ఏమన్నారంటే, ఈ ఆసియా కప్ కేవలం క్రికెట్ ఆడటమే కాదు, ఆటతో పాటు లక్షలాది అభిమానుల హృదయాలను కూడా దగ్గర చేస్తుందన్నారు. అయితే, ఈ సంతోషకరమైన వార్తల మధ్య మరో వివాదం తెరపైకి వచ్చింది. రాజ్యసభ ఎంపీ, శివసేన నాయకురాలు ప్రియాంక చతుర్వేది (%ూతీఱయఖఅఞు జష్ట్రబతీఙవఒఱ%) బీసీసీఐపై తీవ్రంగా విమర్శలు చేశారు. ఎందుకంటే? పాకిస్తాన్?తో క్రికెట్ సంబంధాలు కొనసాగించడం అంటే మన దేశ పౌరుల రక్తం, మన సైనికుల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యమా అని ప్రశ్నించారు.

### పాకిస్తాన్‌తో క్రికెట్..

ఆమె భారత ప్రభుత్వంపై కూడా విమర్శలు చేశారు. ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ విషయంలో డబుల్ స్టాండర్డ్స్ పాటిస్తోందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి వల్ల 26 మంది అమాయకులు ప్రాణాలు



కోల్పోయారు. ఈ దాడి వెనుక పాకిస్తాన్ మద్దతు ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చాలా మంది భారతీయులు పాకిస్తాన్?తో క్రికెట్ ఆడటాన్ని వ్యతిరేకిస్తున్నారు.

### భారత అభిమానులు

గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చూశాం. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో యువరాజ్ సింగ్ నేతృత్వంలోని భారత టీమ్ సెమీఫైనల్‌కి చేరినప్పుడు, పాకిస్తాన్ టీమ్‌తో ఆడేందుకు నిరాకరించింది. ఆ నిర్ణయాన్ని భారత అభిమానులు స్వాగతించారు. ఇప్పుడు కూడా ఇలాంటి భావనలు ఎక్కువగా ఉన్నాయి.

### ఎలాంటి అధికారం

క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి ఒక సోర్స్ చెప్పిన దాని ప్రకారం, బీసీసీఐపై ప్రభుత్వానికి నేరుగా నియంత్రణ లేదట. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్ ఇంకా పాస్ కాలేదు. కాబట్టి, బీసీసీఐ నిర్ణయాలపై మాకు ఎలాంటి అధికారం లేదన్నారు. కానీ, ప్రజల భావనలను బీసీసీఐ ఎలా స్వీకరిస్తుందో చూస్తామని వెల్లడించింది.

### పాటించడం కీలకం

ద్వైపాక్షిక క్రీడా సంబంధాలు పాకిస్తాన్ తో కుదరవని, కానీ మల్టీలాటరల్ టోర్నమెంట్‌ల విషయంలో ఒలింపిక్ ఛార్టర్‌ని అనుసరించాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ఛార్టర్ రాజకీయ కారణాలతో వివక్ష చూపడాన్ని నిషేధిస్తుంది. మరి 2036 ఒలింపిక్స్‌ని హోస్ట్ చేసే బిడ్‌లో భారత్ ఉన్నందున దీన్ని పాటించడం కీలకం. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, బీసీసీఐ ఈ టోర్నమెంట్‌లో భారత జట్టుని పంపుతుందా? లేక ప్రజల భావనలను గౌరవిస్తూ వెనక్కి తగ్గుతుందా? ఈ వివాదం ఎటు మళ్లుతుందో చూడాలి మరి.

## హోల్డర్ ఆల్‌రౌండ్ షో

### ఆఖరి బంతికి పాక్‌పై విండీస్ విజయం

లాడర్‌హిల్(యూఎస్ఏ) : వెస్టిండీస్ ఎట్టకేలకు గెలుపు బాట పట్టింది. ఆస్ట్రేలియాతో టెస్టు, టీ20 సిరీస్‌ల్లో వైట్‌వాష్ ఎదుర్కొన్న విండీస్..పాకిస్థాన్‌పై సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. ఆదివారం తెల్లవారుజామున(భారత కాలమానం ప్రకారం) జరిగిన రెండో టీ20లో 2 వికెట్ల తేడాతో పాక్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ కాస్తా ప్రస్తుతం 1-1తో సమమైంది. పాక్ నిర్దేశించిన 134 పరుగుల లక్ష్యఛేదనలో విండీస్ 8 వికెట్లు కోల్పోయి 135 పరుగులు చేసింది. ఓపెనర్లు అలిక్ అతానజె(2), జెవెల్ అండ్రూ(12) ఘోరంగా విఫలమవగా, కెప్టెన్ షాయ్‌హోప్(21), రోస్టన్ చేజ్(16), మోతీ(28) జట్టును పోటీలో నిలిపారు.
చివర్లో రొమారియో షెఫర్డ్(15)తో కలిసి జాసన్ హోల్డర్(16 నాటౌట్) జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. చివరి బంతికి ఫోర్ కొట్టిన హోల్డర్ జట్టుకు ఉత్కంఠ విజయాన్ని అందించాడు. నవాజ్, సయిమ్ ఆయూబ్ రెండేసి వికెట్లు తీశారు. అంతకుముందు హోల్డర్(4-19) ధాటికి పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 133-9 స్కోరు చేసింది. హసన్ నవాజ్(40), ఫకర్ జమాన్(20) రాణించారు. హోల్డర్ బౌలింగ్ ధాటికి పాక్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును గెలిపించిన హోల్డర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య నిర్ణయాత్మక మూడో టీ20 సోమవారం జరుగనుంది.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609